

# మనం

చిత్తూరు | తిరుపతి

మంగళవారం 21, ఆగస్టు 2025

6 పేజీలు








# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**త్వరలో రాష్ట్రంలో 100 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నిర్మించడానికి 194 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి, ఆర్ అండ్ బి వారి ఆధ్వర్యంలో నిర్మాణం కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది**

**రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్**

**నియోజకవర్గంలో త్వరలో పారిశ్రామిక వాడగా అభివృద్ధి చెందుతుంది**

**:ఎమ్మెల్యే వి ఎం థామస్**

(చిత్తూరు,కార్వేటినగరం/పాలసముద్రం, ఆగస్టు,4 మనం న్యూస్): రాష్ట్రంలో త్వరలో 100 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నిర్మించడానికి రూ. 194 కోట్లు నిధులు మంజూరు చేసి, ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో నిర్మాణం కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు.సోమవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జీడి నెల్లూరు నియోజకవర్గం కార్వేటి నగరం మండలం పసలవాని మిట్ట ఆరిమేని గంగమ్మ దేవస్థానంలో విగ్రహ ప్రతిష్ట మహా కుంభాభిషేకం, పాల్గొన్నారు, అనంతరం అలత్తూరు గ్రామపంచాయతీఈడిగపల్లి గ్రామం, విలేజ్ హెల్త్ క్లినిక్ 20.80 లక్షలతో నిర్మించిన భవనాన్ని ప్రభుత్వ విప్ మరియు జిడి నెల్లూరు ఎం ఎల్ ఏ వి. ఎం థామస్ తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ఇంటింటికి వైద్య సేవలు అందించడంలో భాగంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ 2017 సంవత్సరంలో విలేజ్ హెల్త్ క్లినిక్ ల ఏర్పాటు కు శ్రీకారం చుట్టారని, ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ లు విలేజ్ హెల్త్ క్లినిక్ లను ఏర్పాటు చేసి ప్రజలకు ఇంటి వద్దకే వైద్య సేవలు అందించే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రతి విలేజ్ హెల్త్ క్లినిక్ లో గల కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, ఏఎన్ఎంలు, ఆశాలు ఇంటింటి పరిశీలనకు వెళ్లి అనారోగ్యంతో బాధపడుతున్న వారిని మెడికల్ ఆఫీసర్ వద్దకు అవసరమైతే సిహెచ్ సి కి తీసుకెళ్లి వైద్యం అందించడం జరుగుతుందని తెలిపారు. విలేజ్ హెల్త్ క్లినిక్ ద్వారా 14 రకాల వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు 105 రకాల మందులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో 18 సంవత్సరాల పై బడిన స్త్రీ, పురుషులకు ఎన్సీడీ 3.0 సర్వే ద్వారా హైపర్ టెన్షన్, డయాబెటిస్, గుండె జబ్బులు, క్యాన్సర్ ఇలాంటి జబ్బులను గుర్తించి ప్రాథమిక దశలోనే వైద్యం అందించి ప్రాణులు కాపాడే చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. స్టెమి కార్యక్రమం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో గుండె సమస్యలతో ఆసుపత్రికి చేరుకున్న వారికి రూ.45 వేల విలువ గల ఇంజక్షన్ ను ప్రభుత్వం ఉచితంగా అందించి ప్రాణాలను కాపాడడం జరుగుతున్నదని, ఇందులో భాగంగా గుండె సమస్యతో అత్యవసర పరిస్థితులో ఆసుపత్రికి చేరుకున్న 3,200 మందిలో 3,918 మంది ప్రాణాలను రక్షించగలిగామని తెలిపారు. రాష్ట్రానికి 10,032 విలేజ్ హెల్త్ క్లినిక్ లు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసి అవసరమైన ఆర్థిక సహాయం ను 14, 15 ఆర్థిక సంఘం ద్వారా రాష్ట్రానికి కేటాయించగా, గత ప్రభుత్వం ఆ నిధులను దారి మళ్లించి, ఉపాధి హామీ పథకానికి కేటాయించిన నిధులతో కేవలం 3,000 విలేజ్ హెల్త్ క్లినికల్ మాత్రమే ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో %ఐవీఎూ% సుధారాణి, సి హెచ్ ఓ ఆర్ రేష్మి, రాజేశ్వరి, గౌరీ, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాను మర్యాద పూర్వకంగా కలిసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

చిత్తూరు (ఢిల్లీ): లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాను, సోమవారం దేశ రాజధాని ఢిల్లీలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు మర్యాద పూర్వకంగా కలిసారు.. దుశ్శాలువాతో సత్కరించారు.అనంతరం తిరుమల శ్రీవారి ప్రతిమను అందజేసి గౌరవించారు. అలాగే లోక్ సభను సమర్థవంతంగా నిర్వహిస్తున్న స్పీకర్ ఓం బిర్లాకు అభినందనలు తెలియజేశారు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు .







### కేంద్రం ఐబి సూచన మేరకు తిరుమల భద్రతపై మఠాలకు, ఇతర సంస్థలకు సూచనలు చేస్తే

# వక్రీకరించడం కరుణాకర్ రెడ్డికి తగదు

**గొల్ల నరసింహ యాదవ్**



తిరుపతి ఆగస్టు 4 మనం న్యూస్:టిటిడి కేంద్ర నిగా వర్గాల సూచనమేరకు మఠాలు,ఇతర సంస్థలకు తిరుమల భద్రతపై అప్రమత్తం చేస్తే భూమన కరుణాకర్ రెడ్డి ఏదో జరిగి పోయిందని వక్రీకరిచి తప్పుడు ప్రచారం చేయడం మంచిది కాదని

ఆంధ్ర రాష్ట్ర యాదవ సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ చైర్మన్, టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు జి.నరసింహ యాదవ్ అన్నారు. సోమవారం ఆయన

తిరుపతిలో ఓల్డ్ తిరుచానూరు రోడ్డు దగ్గర తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ

దేవస్థానం మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఆదివారం తిరుమలకు భద్రత విషయంలో కేంద్రం ఇంటెలిజెన్స్ బ్యూరో ఇచ్చిన సూచనల మేరకు తిరుమలలోని మఠాలకు,ఇతర సంస్థలకు ప్రతిరోజు వచ్చే లక్షలాది భక్తులకు సంబంధించి భద్రత గురించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ శాఖ సూచించడం జరిగింది.కేంద్ర ప్రభుత్వం నిఘా వర్గాలు సూచనల మేరకు భద్రతలకు సంబంధించిన సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ సూచనలను వక్రీకరిస్తూ పీఠాధిపతుల పైన దాడులు,మఠాలపైన దాడులు చేస్తున్నారని భూమన కరుణాకర్ రెడ్డి రెచ్చ కొట్టే విధంగా రాజకీయ స్వార్థం కోసం విష ప్రచారం చేయడం కరెక్ట్ కాదు అని ఇకనైనా శ్రీవారిపై తిరుమల పై రాజకీయ లబ్దికోసం విష ప్రచారాలు మానండి అని నరసింహ యాదవ్ అన్నారు.

తెలుగుదేశం పార్టీ ఎన్టీ రామారావు నారా చంద్రబాబు నాయుడు పరిపాలనలో శ్రీవారి ప్రతిష్టను తిరుమల యొక్క అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇచ్చిన చరిత్ర శ్రీవారి భక్తులు అందరికీ తెలుసు.

వైయస్ రాజశేఖర్ రెడ్డి,వైయస్ జగన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ఏ విధంగా తిరుమల ప్రతిష్టను దిగజార్చారో భక్తులందరికీ తెలుసు. ఆరోజు వై వి సుబ్బారెడ్డి,మీరు, ఏ విధంగా తిరుమల ప్రతిష్టను దిగజార్చారో ప్రజలు అందరికీ తెలుసు ముఖ్యంగా ఏడుకొండలు మూడు కొండలని చెప్పడం,అదే విధంగా లడ్డూలోని నెయ్యి గాని నెయ్యిని కల్తీ చేయడం, శ్రీవాణి ట్రస్ట్ పేరుతో నిధులు దుర్వినియోగం, దర్శనాలను భారీగా అమ్ముకోవడం, అవసరం లేకున్నా కమిషన్ల కోసం సివిల్ కాంట్రాక్ట్ పనులు కోట్లాది రూపాయలు ఇచ్చి "శ్రీవారి ఖజానాని ఖాళీ చేసిన చరిత్ర" వైయస్ జగన్మోహన్ రెడ్డి ది మీది, అని నరసింహ యాదవ్ అన్నారు. అన్య మత ప్రచారాలను తిరుమలలో మీయొక్క పరిపాలనలో ఏ విధంగా సాగిందో శ్రీవారి భక్తుల అందరికీ తెలుసన్నారు. మీ పార్టీ గెలుపు కోసం నారా చంద్రబాబు నాయుడు పైన "పింక్ డైమండ్" తీసుకెళ్లారు అని అసత్య ప్రచారం చేసింది మీరు కాదా? మీకు శ్రీవారి ప్రతిష్ట తిరుమల పవిత్ర గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. మీ నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రశాంతమైన నెల్లూరు,చిత్తూరు జిల్లాలో పర్యటనలు సాగించి ఏ విధంగా ప్రజల్ని అసత్య ప్రచారాలతో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ పర్యటనలు చేస్తున్నది ప్రజలు గమనిస్తున్నారు. ఇలాంటి రాజకీయాలు మీరు చేస్తూ పోతే "మీ పార్టీని ఆంధ్రప్రదేశ్ నుండి ప్రజలు శ్రీవారి భక్తులు రాష్ట్రం విడిచి వెళ్లే విధంగా తరిమి కొడతారు" అని నరసింహ యాదవ్ తెలియజేశారు






# యవంచనే..చంద్రబాబు నైజం..!

**కూటమి మేనిఫెస్టో మోసాలను వివరించిన మోహిత్‌రెడ్డి**

**కరోనాలో కాపాడిన చెవిరెడ్డిని కటకటలా పాలు చేశారు**

**కూటమి నేతల చొక్కాలు పట్టుకుని నిలదీస్తామన్న మహిళలు**

**'బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ' కార్యక్రమం విజయవంతం**



చంద్రగిరి ఆగస్టు 4 మనం న్యూస్: "అమ్మా.. ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చిన హామీలు అన్నీ అమలవుతున్నాయా..? ఆయన చెప్పిన సూపర్ సిక్స్‌లో ఒక్కటైన అమ్మకువందనం అందరికీ అందిందా...? ప్రతినెలా ఆడబిడ్డ నిధి కింద ఇస్తామన్న రూ.1500 లు ప్రతి నెలా ఇస్తున్నారా..? 20 లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామన్నారు.. ఇచ్చారా..? నిరుద్యోగుల కు ఉద్యోగం వచ్చేంత వరకు ప్రతి నెలా రూ.8 వేలు నిరుద్యోగ భృతి కింద ఇస్తామని చెప్పారు.. ఎవ్వరికైనా ఇచ్చారా..? ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామన్నారు ? అందరికీ వచ్చాయా ? ఉచితంగా బస్సుల్లో ఎక్కడికైనా వెళ్లొచ్చన్నారు.. ? ఆ అవకాశం కల్పించారా ?" అంటూ గత ఎన్నికల్లో చంద్రబాబు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలపై చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రశ్నించారు.

చంద్రగిరి పట్టణంలోని వైఎస్ఎంఆర్ కల్యాణ మండపంలో సోమవారం 'బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ' రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలోకి రావడానికి అడ్డమైన అబద్ధాలు అన్నీ చెప్పారని,ఈ ఏడాది పాలనలో అర్థమైందని చెప్పడంతో అక్కడి వాసులు అందుకు అంగీకరించారు. చంద్రబాబు వంటి నమ్మకద్రోహి, నయవంచకుడు ఈ ప్రపంచంలోనే లేరన్న విషయం గుర్తు పెట్టుకోవాలన్నారు. జగనన్న అందించే సంక్షేమ పథకాలను అలాగే కొనసాగిస్తానని, అంతకంటే రెండింతలు అదనంగా ఇస్తానన్న చంద్రబాబు అన్ని వర్గాల ప్రజలను నిలువునా మోసం చేశారన్నారు. కూటమి పార్టీల నేతలు మీ ఇళ్ల వద్దకు వచ్చినపుడు నిగ్గదీసి అడగాలన్నారు. అనంతరం రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తు చేస్తూ తయారు చేసిన క్యూ ఆర్ కోడ్ స్కానర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో చంద్రగిరి మండలం యంపిపి హేమేంద్రకుమార్ రెడ్డి, పార్టీ నాయకులు కొటాల చంద్రశేఖర్ రెడ్డి, మల్లం చంద్రమౌళి రెడ్డి,నరేష్ రెడ్డి,యంపిపి లోకనాథం,చిన్ని యాదవ్, అగరాలదేవారెడ్డి,మస్తాన్, పిసిఆర్,వైసిఆర్,బోస్, బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి,శంకర్ యాదవ్,అగరాల భాస్కర్ రెడ్డి,ఒంటి శివశంకర్ రెడ్డి,చెంగల్రాయులు, నిరంజన్ రెడ్డి, అజయ్, తదితర పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# యూనియన్లకు అతీతంగా ప్రైవేట్ పాఠశాలల్లో జర్నలిస్టు పిల్లలకు రాయితీ

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం

### డిమాండ్లను పరిష్కరించాలని కలెక్టర్ కు ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు వినతి






(చిత్తూరు, ఆగస్టు 4,మనం.న్యూస్) : యూనియన్లుకు అతీతంగా అక్రిడిటేషన్ కలిగిన ప్రతి జర్నలిస్టు పిల్లలందరికీ ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజు రాయితీ వర్తిస్తుందని చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేశారు. జర్నలిస్ట్ డిమాండ్ డే ను పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ( ఏపీడబ్ల్యూజేఎఫ్ ) చిత్తూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక గాంధీ విగ్రహం ఎదుట జర్నలిస్టులు ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు బీ ప్రకాష్ కలెక్టర్ తో మాట్లాడుతూ .... చిత్తూరు నగరంలోని ఒక జర్నలిస్ట్ యూనియన్ సభ్యుల పిల్లలకు మాత్రమే ప్రైవేటు పాఠశాలల్లో ఫీజు రాయితీ వర్తిస్తుందని ప్రచారం జరుగుతోందన్నారు. అన్ని యూనియన్ల సభ్యుల పిల్లలకు రాయితీ వర్తించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. అదే విధంగా అర్హులైన ప్రతి ఒక జర్నలిస్టుకూ అక్రిడిటేషన్ అందేలా చూడాలని, 3 సెంట్ల మేర ఇళ్ల స్థలాలను కేటాయించాలని, జర్నలిస్టులపై దాడులను నివారించాలని, మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, వృద్ధ జర్నలిస్టుల కోసం ఆశ్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. స్పందించిన కలెక్టర్ మాట్లాడుతూ యూనియన్లతో నిమిత్తం లేకుండా అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టు పిల్లలందరికీ ప్రైవేటు పాఠశాలల్లో ఫీజు రాయితీ వర్తిస్తుందని, జర్నలిస్టులపై దాడులు చేసే వారి వివరాలను పోలీస్ ఎఫ్ఐఆర్ తో సహా తనకు అందజేస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు. అదేవిధంగా చిత్ర నగరంలో పనిచేస్తున్న ఇల్లు లేని జర్నలిస్టులు వివరాలను తనకు అందజేస్తే తప్పకుండా వారికి ఇళ్ల స్థలాలను కేటాయించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాగా ధర్నా కార్యక్రమంతో పాటు, కలెక్టర్ ను కలిసిన వారిలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కోశాధికారి పట్నం కృపానందరెడ్డి, సంయుక్త కార్యదర్శి యాదవేంద్రరెడ్డి, ప్రచార కార్యదర్శి దినేష్ ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్టింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ( ఏపీ బిజెఏ ) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జయచంద్ర, నీరజాక్షులు, ఉపాధ్యక్షులు కమలాపతిరెడ్డి, కృష్ణమూర్తిరెడ్డి, ఏపీడబ్ల్యూజేఎఫ్ చిత్తూరు నియోజకవర్గ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏ కేశవులు, బాలసుబ్రమణ్యం, ఉపాధ్యక్షులు ,%చీ%.తులసి రెడ్డి మురళీకృష్ణ, కోశాధికారి నాగరాజు, సంయుక్త కార్యదర్శులు కుభేంద్రన్, తులసిరెడ్డి, సురేంద్రరెడ్డి, సత్యంప్రసాద్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు విద్య కల్పించడమే వివేకానందుడి లక్ష్యం: డాక్టర్ వెంగమ్మ





తిరుపతి, ఆగస్టు 4 మనం న్యూస్ :స్వామి వివేకానంద 39ఏళ్లు జీవించినా, కొన్ని తరాలకు సరిపడా స్ఫూర్తిని ఇచ్చారని కర్నాటక అకాడెమీ ఆఫ్ ?హయ్యర్ ఎడ్యుకేషన్ ఎస్వీయూ వైస్ చాన్స్ లర్, స్విమ్స్ మాజీ డైరెక్టర్ డాక్టర్ బి. వెంగమ్మ తెలిపారు. రామకృష్ణ మిషన్ ఆశ్రమ దశమ వార్షికోత్సవంలో రెండవ రోజు మహిళలు యువజన సమ్మేళనంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ మహిళలకు విద్య కల్పించడమే వివేకానందుడి లక్ష్యమని పేర్కొన్నారు. మహిళలు ఆత్మవిశ్వాసం కలిగి ఉండాలని పిలుపు నిచ్చారు. లక్ష్యాలను సాధించడానికి ఆత్మవిశ్వాసం ముఖ్యమని అన్నారు. దీనికి పుస్తకాలు ఉండవని, కానీ మనలోనే ఆత్మవిశ్వాసం కలుగజేసుకోవాలని తెలిపారు. నేటి మహిళల జీవన విధానం సమతుల్యంగా సాగాలంటే ఆత్మ విశ్వాసం అవసరమని అన్నారు. మీలో ఆత్మనిర్భరం కలిగి ఉంటేనే ఆత్మ విశ్వాసం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మనస్సును పాజిటివ్ ఆలోచనలకు అలవాటు చేయాలని తెలిపారు. మనకు తగిన లక్ష్యాలను ఎంపిక చేసుకుని సాధించాలని, అలవు కాని లక్ష్యాలను ఎంపిక చేసుకోవద్దని అన్నారు. డాక్టర్ అబ్దుల్ కలాం చెప్పినట్టు వైఫల్యాల నుంచి పాఠాలు నేర్చుకోవాలని సూచించారు. గౌరవ అతిథిగా పాల్గొన్న ఎస్వీ వేదిక్ యూనివర్సిటీ వైస్ చాన్స్ లర్ రాణి సదా శివ మూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి విజయం వెనుక ఒక మహిళ ఉంటుందని అన్నారు. ఇచ్చా, జ్ఞాన, క్రియా శక్తిలు మహిళలు కలిగి ఉండాలని తెలిపారు. డాక్టర్ వెంగమ్మను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఆయన ఇంకా వేదకాలం వెలుగులో స్త్రీల ఆత్మ విశ్వాసాన్ని ఎలా పెంపొందించు కోవాలి అనే అంశంపై ప్రసంగించారు. ఇంకా నెల్లూరు రామకృష్ణ మిషన్ కార్యదర్శి హృదానందజీ మహరాజ్, రుయా హాస్పిటల్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బి. నిర్మల, రామకృష్ణ మిషన్ విజయవాడ సహాయ కార్యదర్శి శితికంఠానందజీ మహరాజ్ లు ప్రసంగించారు. ఈ కార్యక్రమానకి రామకృష్ణ మిషన్ తిరుపతి కార్యదర్శి సుకృతానందజీ మహరాజ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ కళాశాలలు, పాఠశాలల నుంచి విద్యార్థినులు పాల్గొన్నారు.


# ప్రకృతి సంస్థ ద్వారా రైతులకు ఉచితంగా పండ్ల మొక్కల పంపిణీ



శాంతిపురం మండలం ఆగస్టు 4 మనం న్యూస్: వ్యవసాయ అడవుల పెంపకంలో భాగంగా మండల పరిధిలో పండ్ల తోటల పెంపకంపై ఆసక్తి కలిగిన రైతులకు సోమవారం కర్ణాటక రాష్ట్రం ములభాగల్ కు చెందిన ప్రకృతి అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా ఉచితంగా పండ్ల తోటల మొక్కలను పంపిణీ చేశారు. మండలంలోని వరదేపల్లి వద్ద ఇరుకులమ్మ దేవాలయ ప్రాంగణంలో హార్టికల్చర్ రైతులకు ప్రకృతి సంస్థ అవగాహన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పి నారాయణప్ప మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో సేవలను అందిస్తున్న ప్రకృతి అనే స్వచ్ఛంద సంస్థ ఇన్ఫోసిస్, సే ట్రీస్ సంస్థల సౌజన్యంతో పర్యావరణ పరిరక్షణతో పాటు రైతులకు ఫలసాయాన్ని అందించాలన్న ఉద్దేశంతో పండ్ల తోటల పెంపకాన్ని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. శాంతిపురం మండల పరిధిలో సుమారు 500 ఎకరాలకు మామిడి, సపోటా వంటి పండ్ల మొక్కలతో పాటు, కలప ఆధారిత ఎర్రచందనం, బండి వేప, పెద్ద పనస, మహాగని వంటి మొక్కలను కూడా రైతులకు అందజేస్తున్నమన్నారు. రైతులు తమ అందించే మొక్కలను మూడు సంవత్సరాల పాటు పెంచి పోషించేలా ప్రకృతి సంస్థ సిబ్బంది పర్యవేక్షణ కొనసాగుతుందని అన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కుప్పం ఉద్యానవన శాఖ ఏడి పల్లవి మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థ పర్యావరణహితానికి అందించే మొక్కలను రైతులు సంరక్షించాలని, అందులో అంతర పంటగా రైతులు సాగు చేసే పంటలకు ప్రభుత్వం ద్వారా డ్రిప్ ఇరిగేషన్, మల్చింగ్ షీట్, ఇతర పంట సబ్సిడీలను ప్రభుత్వం ద్వారా అందించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం రైతులకు మొక్కల పంపిణీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ నారాయణప్ప, సే ట్రీస్ సంస్థ ప్రతినిధి రష్మీ, మండల ఉద్యానవన శాఖ అధికారి వింధ్య, ప్రకృతి సంస్థ మండల ప్రతినిధి మురళీమోహన్, సిబ్బంది రామమూర్తి, విజయేంద్ర ,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సదుం సిహెచ్సిలో కొత్త డిజిటల్ పరికరాలు అందుబాటులోకి...

### ప్రసాద్ రాజు వెల్లడి



మనం న్యూస్ సదుం ఆగస్టు 4: చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం సదుంలోని సి హెచ్ సీ కేంద్రంలో రోగులకు మరింత మెరుగైన వైద్యం అందించేందుకు డిజిటల్ పరికిరాలు అందుబాటులోకి వచ్చినట్లు మెడికల్ ఆఫీసర్ పి. ప్రసాద్ రాజు సోమవారం స్థానిక విలేకరులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 పడగల సిహెచ్ సీ లో ఎక్రేలు తీసుకునేందుకు డిజిటల్ ఎక్సరే యంత్రం ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. దీని ద్వారా ఎక్రేలు మరింత నాణ్యంగా స్పష్టతగా వస్తాయని ఎక్రే ఆపరేటర్ హరి తెలిపారు. దీంతోపాటు కంటి పరీక్షలు చేసేందుకు మరింత సులభతరంగా స్పష్టంగా కనిపించేందుకు సిహెచ్ సీ కి ఆటో రిఫ్లేటర్ డిజిటల్ మిషన్ వచ్చిందన్నారు. దీంతోపాటు గ్లూకో మాఫ్ధలిస్ చేసేందుకు కొత్త మిషనరీలు సి హెచ్ సి లో అందుబాటులో ఉన్నాయని ఆప్తమా జిస్ట్ నరసింహులు పేర్కొన్నారు.. ప్రస్తుతం సిహెచ్ సీ లో వైద్యుల కొరత పై మెడికల్ ఆఫీసర్ ను విలేకరులు వివరణ కోరగా ఈ విషయం ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుపోయినట్లు ఆయన తెలిపారు. దగ్గర్లోనే వైద్యులను నియమించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించినట్లు ఆయన తెలిపారు. సిహెచ్ సీ ని మరింత అభివృద్ధి చేసేందుకు వైద్యులు, సిబ్బంది సహకరించాలని ఆయన కోరారు. అంతే కాకుండా ఆసుపత్రిలో పోస్టుమార్టర్ గదిలేకపోవడంతో పీలేరు ఆసుపత్రిని ఆశ్రయించాల్సి వస్తుందని మెడికల్ ఆఫీసర్ తెలిపారు. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చొరవతో సదుం సిహెచ్ సి కి మంజూరైన మార్చురీ గది నిర్మాణంకు సంబంధిత

# నిమ్మనపల్లి మండలంలో నిస్సార్ అహమ్మద్ ఆద్వర్యంలో బాబు ష్యూరిటి మోసం గ్యారంటీ కార్యక్రమం

### ప్రజల నుంచి అపూర్వ స్పందన....

### రెడ్డివారిపల్లె, బండ్లపై, లో నిస్సార్ అహమ్మద్ ఘన స్వాగతం




నిమ్మనపల్లె, ఆగష్టు 4,మనం న్యూస్: కూటమి ప్రభుత్వంలో రాజకీయంగా అణగదొక్కడం తప్ప అభివృద్ధి, సంక్షేమం ఎక్కడ లేదని, పాలన గాలికి వదిలేసిందని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ విమర్శలు గుప్పించారు. సిఎం చంద్రబాబునాయుడు ఐదు కోట్ల మంది ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా చేసిన మోసాన్ని ప్రజల ముందు వుంచడం నిమ్మనపల్లి మండలం రెడ్డివారి పల్లి పంచాయతీలో బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ పేరుతో చంద్రబాబు మేనిఫెస్టోను ప్రజలకు గుర్తుకు చేస్తూ నిర్వహించిన కార్యక్రమంలో నిస్సార్ అహమ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక వైసిపి నాయకులతో కలిసి గ్రామస్థులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ప్రజలకు కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు గుర్తుకు తెచ్చారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ పేరుతో చంద్రబాబు మేనిఫెస్టోను ప్రజలకు గుర్తుకు చేస్తూ చేపట్టిన కార్యక్రమం చేపట్టడం జరిగిందని వెల్లడించారు. బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ పేరుతో చంద్రబాబు మేనిఫెస్టోను ప్రజలకు గుర్తుకు చేస్తూ నిర్వహించే కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం పాలన గాలికి వదిలేసిందని, ఇచ్చిన హామీలు విస్మరించి ఐదు కోట్ల మంది ప్రజలకు చేసిన మోసాన్ని ప్రజల ముందు వుంచాలని, స్థానిక సంస్థల ఎన్నికలలో ఓట్లు కోసం వెళ్ళే కూటమి నాయకులను ప్రజలు చీకొట్టడానికి ఇది సరైన కార్యక్రమం అని కార్యకర్తలకు సూచించారు. చంద్రబాబునాయుడు 5 కోట్ల మంది ఆంధ్రప్రదేశ్ ప్రజలను మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కి ప్రజలను వెన్నుపోటు పొడిచారని విమర్శలు గుప్పించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఏడాది కాలంలో పూర్తి అయిన అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని అన్నారు. మంచి ప్రభుత్వం అంటూ ప్రజలను మోసం చేస్తున్నారనే విషయాన్ని ప్రజలు గ్రహించే విధంగా ప్రతి గ్రామంలో సమావేశాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. వారు రెడ్ బుక్ రాజ్యాంగం నడిపిస్తే మనం గుడ్ బుక్ ద్వారా జగన్మోహన్ రెడ్డి 2.0 లో కార్యకర్తలకు పెద్దపీట వేస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## ప్రకృతి వ్యవసాయంతో సాగు భూమికి జీవం



తొట్టంబేడు, ఆగస్టు 4, మనం న్యూస్:మండలంలోని తొట్టంబేడు గ్రామంలో పీఎం ఆర్కే వివై పథకం పై జిల్లా వ్యవసాయ అధికారి వేణుగోపాల్ రావు సోమవారం రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం సాగు భూమికి ,జీవాన్ని మరియు సారాన్ని పెంచుతుందని అన్నారు,ఆహార భద్రత, ఆరోగ్య భద్రత లభిస్తుందని అన్నారు, శ్రీకాళహస్తి డివిజన్ వ్యవసాయ అధికారి రమేష్ రెడ్డి వ్యవసాయ శాఖలో అమలు అవుతున్న వివిధ పథకాల గురించి తెలియజేశారు. తొట్టంబేడు మండలం వ్యవసాయ అధికారి సురేంద్ర రెడ్డి గారు మాట్లాడుతూ సేంద్రియ ఎరువుల లను రైతులు తప్పనిసరిగా వాడుకోవాలని,పంటల భీమా పథకం గురించి, వివరించారు. పంటల భీమా కట్టుకోవాల్సిన వారు రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు కళ్యాణి,వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పీజీఆర్ఎస్ కు ఎనిమిది ఫిర్యాదులు..



(చిత్తూరు,ఆగస్టు4,మనం న్యూస్) : చిత్తూరు నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీ ఆర్ఎస్)కు ఎనిమిది సమస్యలు వచ్చినట్లు సహాయ కమిషనర్ ఎ ప్రసాద్ తెలిపారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. అర్జీలపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. సోమవారం నాటి కార్యక్రమంలో ఇంజనీరింగ్ - 3, పింఛను -3, ప్రజారోగ్య విభాగం -1, తల్లికి వందనం -1 చొప్పున మొత్తం 8 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈ వెంకటరామి రెడ్డి, ఎంహెచ్వో డా. లోకేష్, ఎసీపీ నాగేంద్ర ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ క్రీడా పోటీలలో విజయం సాధించిన పీలేరు జట్టు.




పీలేరు ఆగస్టు 4మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో పీలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఆదివారం జరిగినటువంటి క్రికెట్ పోటీలలో పీలేరు జట్టు విజయం సాధించి మొదటి బహుమతి గెలుచుకుంది. రాజంపేట జట్టు ద్వితీయ బహుమతి గెలుచు కుంది. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ జోహార్ గెలుచుకున్నారు. చదరంగం పోటీలలో మొదటి బహుమతి నాగేంద్రరాజంపేట,ద్వితీయ బహుమతి సుబ్బరాయుడు కలకడ. అనంతరం గెలుపొందిన వారికిజిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హరి ప్రసాద్ జాబీర్ చేతుల మీదుగా ట్రోపీలను అందజేశారు .

ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ ఇలాంటి క్రీడల్లో నిర్వహించడం వల్ల స్నేహభావం, మానసిక ఉల్లాసం ఏర్పడుతుందని పేర్కొన్నారు ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ఉపాధ్యాయ క్రీడా పోటీలు వివిధ ప్రాంతంలో నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు సుధాకర్ నాయుడు కోశాధికారి చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శిలు అక్రమభాష ,రమణమూర్తి ,జిల్లా క్రీడా విభాగపు కన్వీనర్ సుధాకర్ వ్యాయామసీనియర్ ఉపాధ్యాయులు నరసరాజునాయకులు పీరయ్య, వెంకటరమణ, విజయ్ కుమార్, రాజుఆదర్శ పాఠశాలల రాష్ట్ర కన్వీనర్ చంద్రశేఖర్ ,వివిధ ప్రాంతాల నుంచి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అమ్మవారి సేవలో కర్ణాటక గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్



తిరుచానూరు, ఆగస్టు 04 (మనం న్యూస్) తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని సోమవారం కర్ణాటక గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి ఆలయం వద్ద డిప్యూటీ ఈఓ హరీంద్రనాథ్, ఏవీఎస్వో రాధాకృష్ణ, ఏఈఓ దేవరాజులు, సిఐ సునీల్ కుమార్, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి ఆలయాధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొన్న పూతలపట్టు గౌహతి సుబ్బారెడ్డి



పూతలపట్టు ఆగస్టు 04(మనం న్యూస్): పూతలపట్టు బజార్ వీధిలో ఉన్న భీమేశ్వర డిగ్రీ కాలేజ్ ఆవరణంలో హాజరైన నిశ్చితార్థ కార్యక్రమానికి వెళ్లి కాబోయే నూతన దంపతులను వైఎస్ఆర్సిపి నాయకురాలు గౌహతి సుబ్బారెడ్డి సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు వారిని ఆశీర్వదించారు పూతలపట్టు బజారు వీధికి చెందిన లక్ష్మీ సరస్వతి లోకనాథ గుప్తా తృతీయ కుమార్తె అనుపమ పెనుమూరు మండల కేంద్రంలో ఉన్న సునీత లక్ష్మికాంత కుమారుడు యశ్వంత్ నిశ్చితార్థం కార్యక్రమం తో పూతలపట్టు సుబ్బారెడ్డి భీమేశ్వర కాలేజ్ ప్రాంగణంలో హాజరైన కాబోయే దంపతులను లెజెండ్ లీడర్ వైఎస్ఆర్సిపి నాయకురాలు గౌహతి సుబ్బారెడ్డి హాజరై వారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపినారు

## అంగన్వాడీ సెంటరు నిర్వహణకు ఇచ్చిన పోన్లు మాకు వద్దు

### అంగన్వాడి కార్యకర్తలు



శాంతిపురం మండలం ఆగస్టు 4 మనం న్యూస్:అంగన్వాడీ సెంటరు నిర్వహణకు ఇచ్చిన పోన్లు అన్ని సోమవారం సిడిపిఓ ఆఫీస్ లో అధికారులకు ఇచ్చేసిన అంగన్వాడి కార్యకర్తలు. నేటి నుండి ఆన్లైన్ వర్కచేయలేమని, అంగన్వాడీలు సెంటర్లో హాజరు, లబ్దిదారులు ఆహారం సరుకులు పంపిణీ మొత్తం రికార్డులో వ్రాస్తామని తెలియజేసారు. అంగన్వాడీ సెంటరు నిర్వహణకు ఇచ్చిన పోన్లు పోషణట్రాక్టరు, బాల సంజీవిని యాప్పు అమలుకు సపోర్ట్ చేయడం లేదని అందువల్ల.. లబ్ధిదారులు కు పోటోక్యాప్చర్, ఓటిపి, ఫేస్ రికగ్నిషన్ ద్వారా నే సరుకులు ఇవ్వాలని పెట్టిన నిబంధన అమలు చేయటానికి అంగన్వాడీలు అనేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. సరుకులు అన్ని ఒక్కసారి గా రావటంలేదు. నెట్ సిగ్నలేకపోవడం, సర్వురునిచేయకపోవడంవలన లబ్ధిదారులందరూ ఇబ్బందులు పడుతున్నారు. అందువల్ల అన్ని యాప్ లు కలిసి ఒక యాప్ గా మార్పుచేయాలని, ఎఫ్ ఆర్ ఎస్, ఇన్, అవుట్ రద్దు చేయాలని, సెంటరు నిర్వహణకు ట్యాబుల్ ఇవ్వాలని 5జి నెట్ ఇవ్వాలని కోరుతున్నాము. అంగన్వాడీలు సెంటరు లోని హాజరు, లబ్ధిదారుల ఆహారం పంపిణీ అన్ని యూ రికార్డు వ్రాస్తామని తెలియజేస్తున్నాము. ప్రధాన మంత్రి మాతృ వందనం పథకం నీ కొత్తగా అంగన్వాడీలు అప్పగించరాదు. అంగన్వాడీ లకు వేతనాలు పెంచాలి, మినీలు ను మెయిన్ వర్కర్లు గామార్చుతూ జీవో ఇవ్వాలని, గ్రాడ్యుటి జీవోలో మార్పులు చేయాలని, హెల్పర్లు ప్రమోషన్ లకు గైడ్లైన్స్ రూపొందించాలని కోరారు.



## జాతీయ కీటక జనిత వ్యాధి కార్యక్రమం

వెదురు కుప్పం. మనం న్యూస్ ఆగస్టు 4: వెదురుకుప్పం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ పురుషోత్తం, అధ్యక్షతన, మెడికల్ ఆఫీసర్ కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో జాతీయ కీటక జనిత వ్యాధి నియంత్రణ కార్యక్రమ%శీ% నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ పురుషోత్తం, మాట్లాడుతూ కీటకాల ద్వారా సంక్రమించే వ్యాధులయిన డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధులు ప్రబలకుండా పంచాయతీ కార్యదర్శులు కాలానుగుణంగా పారిశుధ్య కార్యక్రమాలు, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ శుభ్రపరచడం, క్లోరినేషన్ కార్యక్రమాలు చేపట్టవలసిందిగా, ఆరోగ్య శాఖ సిబ్బంధి ప్రజలకు అవగాహన కల్పించవలసిందిగా ఆధేశించడ%శీ% జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి కృష్ణ చైతన్య, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ గాయత్రి, సిహెచ్ఓ మధుసూధన్, హెల్త్ అసిస్టెంట్ కృష్ణారెడ్డి, సూపర్వైజర్ మోహన్ మురళి, పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ లు, ఎంఎల్హెచ్పీలు, ఏఎన్ఎమ్ లు, ఆశా వర్కర్లు పాల్గొనడ%శీ% జరిగింది.

## వైసిపి నాయకుడు ఏకాంబరం మరణం పార్టీకి తీరని లోటు


### వైసిపి మహిళా నాయకురాలు గౌహతి సుబ్బారెడ్డి



పూతలపట్టు ఆగస్టు 4 (మనం న్యూస్)బీ వైఎస్ఆర్సిపి నాయకుడు ఏకాంబరం ఆకస్మాక మరణం పార్టీకి తీరని లోటు అని వైఎస్ఆర్సిపి మహిళా నాయకురాలు గౌహతి సుబ్బారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు మూర్తి గాని ఉరుకు చెందిన ఏకాంబరం ఆదివారం ఆకస్మిక మరణం చెందారు ఆయన స్వగ్రామం మూర్తిగనూరు నందు సోమవారం జరిగిన ఆయన అంత్యక్రియ లో ఆమె పాల్గొని నివాళులర్పించి ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చింది2014 సంవత్సరం నందు పూతలపట్టు జడ్పిటిసి సభ్యులుగా అభ్యర్థి నిలబడినప్పుడు ఏకాంబరం వావిల్ తోట సెగ్మెంట్ నందు ఎంపీటీసీ అభ్యర్థిగా నిలబడ్డారు జడ్పిటిసి గా తనను గెలిపించడం కోసం ఏకాంబరం తీవ్ర ప్రయత్నం చేశారని జ్ఞాపకాలను గుర్తుకు చేసుకున్నారు అనంతరం ఆయన మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఆమెతోపాటు పూతలపట్టు అభిమానులు కార్యకర్తలు ఆమెతో పాటు వెళ్లారు

## రైతులకు ఎరువులు ఇవ్వకుండా ఇబ్బందులు కలిగిస్తున్న ప్రభుత్వం

### జిల్లా కలెక్టర్ వైసీపీ నాయకులు వినతి పత్రం.



బంగారుపాళ్యం చిత్తూరు ఆగస్టు 4 మనం న్యూస్: చిత్తూరు జిల్లా లో ఎరువులు కొరత కారణంగా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు గురించి కలెక్టర్ కుసోమవారం వైయస్సార్ పార్టీ చిత్తూరు ఇన్చార్జి రెడ్డి విజయానంద్ రెడ్డి. పూతలపట్టు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమారు. .వినతిపత్రం అందజేసిన పార్టీ చిత్తూర్ పార్లమెంట్ పరిశీలకులు చావా రాజశేఖర్ రెడ్డి చిత్తూరు నియోజకవర్గ ఇన్చార్జ్ ఎం సీ విజయానంద రెడ్డి పూతలపట్టు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సునీల్., కుప్పం నియోజకవర్గ సమన్వయకర్త మరియు గౌరవ ఎమ్మెల్సీ %ఖ = జీ% భరత్ మాజీ జడ్పీ చైర్మన్ మరియు పాలయకరి విభాగం రాష్ట్ర అధ్యక్షులు కుమార్ రాజా , రైతు నాయకులు కృష్ణారెడ్డి మొదలియార్ రాష్ట్ర విబాగా అధ్యక్షులు జ్ఞాన జగదీష్ ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్స్ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు గౌరవనీయులు విజయసింహారెడ్డి. రాష్ట్ర మహిళా విభాగ జనరల్ సెక్రెటరీ గాయత్రీ దేవి. రాష్ట్ర సోషల్ మీడియా జాయింట్ సెక్రెటరీ కిషోర్ రెడ్డి. పూతలపట్టు మండల కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి. ఐరాల మండల పార్టీ కన్వీనర్ బుజ్జీ రెడ్డి గారు, తవణంపల్లి మండల కన్వీనర్ హరి రెడ్డి., మరియు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొబైల్ మార్కెటింగ్ ద్వారా రైతులకు మంచి అవకాశాన్ని కల్పిస్తున్న కూటమి ప్రభుత్వం.



బంగారుపాలెం ఆగస్టు 4.మనం న్యూస్: బంగారుపాళ్యం మండల జిల్లా సమైక్య రైతు ఉత్పత్తిదారుల సంఘ కార్యాలయం ద్వారా రైతులకు మెరుగైన సేవ అందించేందుకు ప్రభుత్వం కొత్తగా రూపకల్పన మొదలుపెట్టింది.దీనిలో భాగంగా మొబైల్ వాహనాన్ని పల్లెల ద్వారా తీసుకెళ్లి ప్రజలకు అవసరమయ్యే కూరగాయాలను, పప్పు నూనె దినుసులతో కూడిన వస్తువులు సరసమైన ధరలకు విక్రయించేందుకు ప్రభుత్వం మహిళా సంఘాలకు ఒక ఉద్యోగ అవకాశంలోగా కల్పించింది.దీని ద్వారా రైతులు పట్టణాలకు వెళ్లవలసిన అవసరం లేకుండా తక్కువ ధరలకు కొనుకోలు చేసే విధంగా కూటమి ప్రభుత్వం చొరవ తీసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచనల మేరకు రైతుల పండించిన కూరగాయలను నేరుగా పేద ప్రజలకు అందే విధంగా వెసులుబాటు కల్పించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో మండల ఏపిఎం రూతు, అకౌంటెంట్ దివ్య, సిబ్బంది జ్ఞాన శేఖర్, తదితరులు పాల్గొన్నారు

## స్కూటరు ఢీకొన్న కారు తండ్రి కూతురికి గాయాలు



పూతలపట్టు ఆగస్టు 3 (మనం న్యూస్): పూతలపట్టు చిత్తూరు కడప జాతీయ రహదారి రంగంపేట క్రాస్ బ్రిడ్జి వద్దసోమవారంస్కూటర్నుకారు ఢీకొన్న సంఘటనలో తండ్రి కూతురికి తీవ్ర గాయాలు అయింది. సంబంధించిన వివరాలమేర కు సదుం మండలం చీకలచేనుకు చెందిన రామ్మూర్తి.కుమార్తె విమల చిత్తూరు నుండి స్కూటర్లో స్వగ్రామానికి వెళుచుండగా రంగంపేట క్రాస్ బ్రిడ్జి వద్ద తిరుపతి నుండి చెన్నై వెళ్తున్న కారు వీళ్ళు ప్రయాణిస్తున్న స్కూటర్ అధివేగంగా ఢీకొనడంతో రామ్మూర్తికి.వి విమలతీవ్ర గాయాలయింది.వీరిని 108 వాహనంలో చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఏమేరకు సీఐ కృష్ణమోహన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు

### ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి త్వరగా జైలు నుండి

# విడుదల కావాలని ఆంజనేయ స్వామి గుడిలో పూజలు

**మాజీ ఎమ్మెల్యే. సునీల్ కుమార్ లలితా థామస్. మాజీ జడ్పీ చైర్మన్ మండల కన్వీనర్ వారి ఆధ్వర్యంలో పూజలు.**



బంగారుపాళ్యం ఆగస్టు 4 మనం న్యూస్. పూతలపట్టు నియోజకవర్గం మండలంలోని మొగిలి వెంకటగిరి సమీపమున కలిసి ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి. కోదండ రామస్వామి ఆలయంలో సోమవారం మాజీ శాసనసభ సభ్యులు శ్రీ డాక్టర్ సునీల్ కుమార్!నాయకులు. బంగారుపాలెం మండలం మొగిలి వెంకటగిరి పంచాయతీ నందు మాజీ ఎమ్మెల్యే లలితా కుమారి. మాజీ జడ్పీ చైర్మన్ ఎం.బి. కుమార్ రాజా.వైస్ ఎంపిపి శిరీష్ రెడ్డి మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి. అధ్వర్యంలోసోమవారం ఉదయం 10 గంటలకు ఆంజనేయస్వామి ఆలయం మరియు శ్రీ రాముల వారి గుడి దగ్గర ప్రత్యేక అభిషేకం పూజలు చేసి 1116 టెంకాయలు కొట్టిఅనంతరంపూతలపట్టు సమన్వయకర్త డాక్టర్ సునీల్ కుమార్ మాట్లాడుతూఅక్రమ అరెస్టుకు గురైన రాజంపేట ఎంపీ వెంకట మిథున్ రెడ్డి ని 17 రోజులైనా కూటమి ప్రభుత్వం నిర్బంధంలో ఉంచడం ఎంతవరకు న్యాయమని పత్రిక ముఖంగా తెలిపారు. పెద్దిరెడ్డి కుటుంబం పై కక్ష గట్టి వారి కుటుంబాన్ని అభాసు పాలు చేయాలని ధోరణితో కూటమిప్రభుత్వం కక్ష సాధింపు చర్యగా సంబంధంలేని కేసులో ఇరికించి నారావారి కుటుంబం ఆనందం పొందుతుందని డాక్టర్ సునీల్ కుమార్ తెలిపారు. కోర్టు నందు తక్షణమే విచారణ జరిపి ఆయనను విడుదల చేయాలని మా నాయకుడు కడిగిన ముత్యంలా బయటికి వస్తారని సునీల్ కుమార్ తెలిపారు. మిథున్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. వెంటనే విడుదల చేయాలంటూ కార్యకర్తలు హోరెత్తించారు. కార్యక్రమంలో పూతలపట్టు మాజీ శాసనసభ్యులు డాక్టర్ సునీల్ కుమార్, మాజీ శాసన సభ్యురాలు లలితా థామస్, మాజీ జడ్పీ చైర్మన్ ఎం.బి. కుమార్ రాజా, మండల కన్వీనర్ పాలేరు రామచంద్రారెడ్డి, ఎంపీపీ అమరావతి,వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, రాష్ట్ర రైతు నాయకులు ప్రవీణ్ రెడ్డి, రాష్ట్ర సోషల్ మీడియా సంయుక్త కార్యదర్శి కిషోర్ కమార్ రెడ్డి,రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి అమర్నాథ్,శరత్ రెడ్డి,కోఆప్షన్ మెంబర్ అన్ను,జిల్లా కార్యదర్శి గోవిందస్వామి,ప్రసాద్ రెడ్డి శ్రీనివాసులు,అరుణామల్ రెడ్డి,హేమ చంద్రా,బి పాల్యం వైస్ సర్పంచి ఆర్ కామరాజు, వైస్ సర్పంచ్ కుమారస్వామి,పాలాక్షి రెడ్డి, మండల యువత అధ్యక్షులు గజేంద్ర, ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు,మండల మహిళా అధ్యక్షురాలు వాణిప్రియా,వాణిజ్య విభాగం అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి,సురేంద్ర,గోవిందన్,రఘుపతి రాజు, మైనార్టీ అధ్యక్షులు షాకీర్ ,జగదీష్,భగత్, ముబారక్, విజయ్ , ం ఎ ం ం , జగదీష్ , కిరణ్ అజయ్,లాలు,బాలాజీ,రమణా,ఖాదర్,మొగిలి రెడ్డి, తెలగం నాగభూషణం,శివా,కుట్టి రాయల్,తదితర నాయకులు పెద్ద ఎత్తున మహీళా కార్యకర్తలు,పాల్గొన్నార.

# చెవిరెడ్డి అవినీతితో చంద్రగిరికి చెడ్డపేరు: ఎమ్మెల్యే పులివర్తి నాని

**లిక్కర్ స్కామ్ ను సిబిఐ, ఈడీల చే విచారణ చేపట్టాలి.**

**దొంగ ఓట్ల నమోదుపై న్యాయపోరాటం చేస్తాం.**

**చంద్రగిరిలో చెవిరెడ్డికి వందమంది వెంకటేష్ నాయుడులు ఉన్నారు.**




తిరుపతి రూరల్: విజయనగర సామ్రాజ్య రాజధానిగా, ఎంతో చారిత్రాత్మక చరిత్ర కలిగిన చంద్రగిరికి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేసిన అవినీతితో చెడ్డ పేరు వచ్చిందని చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి వెంకట మణి ప్రసాద్ ( నాని) అన్నారు. సోమవారం తిరుపతి రూరల్ మండలం రఘునాథ రిసార్ట్స్ లోని నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్ద కాలంగా ప్రజాప్రతినిధిగా ఉంటూ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి లిక్కర్ స్కామ్, దొంగ ఓట్లు నమోదు, తుడా నిధులు దుర్వినియోగానికి పాల్పడి చంద్రగిరి కి మాయని మచ్చ తెచ్చిపెట్టారని పేర్కొన్నారు. 10 సంవత్సరాల ప్రజాప్రతినిధిగా ఉంటూ ప్రజా సంక్షేమం అభివృద్ధిని విస్మరించి, అక్రమ సంపాదన, మఠం భూముల ఆక్రమణ, ఇసుక, మట్టి మాఫియా చేయించి, ప్రజాధనాన్ని దోచుకున్నారని విమర్శించారు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి అనుచరుడుగా, అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఐదేళ్లలో చేసిన అవినీతి అక్రమాలు, లిక్కర్ స్కాములపై సిట్ తో పాటు ఈడి, సిబిఐ విచారణ చేయాలని డిమాండ్ చేశారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అవినీతి సుమను తరలించేందుకు చంద్రగిరి నియోజకవర్గంలో చెవిరెడ్డికి వందమంది వెంకటేష్ నాయుడులు అనుచరులుగా ఉన్నారని తెలిపారు. వారిని కూడా సిట్ విచారణ చేయాలన్నారు. 2024 ఎన్నికలకు ముందు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఫోన్ టాపింగ్ కూడా పాల్పడ్డారని చెప్పారు. చంద్రగిరి నియోజకవర్గంలో లక్ష 20 వేల దొంగ ఓట్లను నమోదు చేయించారని, ఈ సంఘటనపై ఎన్నికల కమిషన్ పలుమార్లు ఫిర్యాదులు చేసామన్నారు. దొంగ ఓట్లు నమోదుకు చెవిరెడ్డికి ఓ ఎస్ డి గా ఉన్న అధికారి కిరణ్ కుమార్ నియోజకవర్గ ఎన్నికల అధికారి, సహాయ ఎన్నికల అధికారుల, బిఎల్వోల లాగిన్, పాస్వర్డ్ లను లాక్కొని దొంగ ఓట్లు నమోదు చేయించారు,దీనికి సంబంధించిన ఆధారాలు కూడా మా దగ్గర ఉన్నాయని బహిర్గతం చేశారు. చెవిరెడ్డి పదేళ్ల పాలనలో చంద్రగిరి నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోక 30 ఏళ్లు వెనక్కి వెళ్లిందని ఆరోపించారు. చెవిరెడ్డి కుటుంబం మాత్రం అక్రమ సంపాదనతో కోట్లాది రూపాయల పోగు చేసుకుని కోటీశ్వరుని కుటుంబంగా మారిందన్నారు మద్యం కుంభకోణంలో ప్రధాన నిందితులు రాజ్ కసిరెడ్డి, వెంకటేష్ నాయుడు, మరి కొంతమందితో కలిసి విదేశీ పర్యటనలు ఎందుకు చేయాల్సి వచ్చిందని ప్రశ్నించారు. కోర్టు బయట అధికారులకు బెదిరింపులు ... కోర్టు లోపల న్యాయమూర్తి ముందు ఏడ్పులు ఎందుకోసం... ఎవరికోసమో చెవిరెడ్డి చెప్పాలన్నారు. మద్యం కుంభకోణంలో చెవిరెడ్డి పాత్ర ఎంతుందో జగన్ పాత్ర కూడా అంతే ఉందని పేర్కొన్నారు. చెవిరెడ్డి రోజుకో అబద్ధం..... పూటకొక్క రంగు మార్చే ఊసరవెల్లి గుణం కలిగిన, అపరిచితుడని విమర్శించారు. దుబాయ్ శ్రీలంకలో మద్యం కుంభకోణం లో సంపాదించిన హవాల డబ్బులు మార్చినట్లు ఆధారాలు ఉన్నాయన్నారు. టీటీడీలో ప్రభుత్వం మారిన వైసీపీకి వత్తాసు పలుకుతున్న అధికారులు కొనసాగుతున్నారని చెప్పారు. తుమ్మలగుంట దేవాలయంలో జరిగిన అవినీతిని బయటకు తీస్తాను, దేవాలయాన్ని ప్రభుత్వం ఆధీనంలో తీసుకునేందుకు కృషి చేస్తానన్నారు. కల్తీ నెయ్యి వ్యవహారంలో చెవిరెడ్డి పాత్ర కూడా ఉందని అనుమానం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిడిఎంఎస్ చైర్మన్ సుబ్రహ్మణ్యం నాయుడు, ఏ ఈశ్వర్ రెడ్డి, ఏ మధు నాయుడు, ప్రదీప్ రెడ్డి, గణపతి నాయుడు, అవిలాల సుధాకర్, ఒంటి మునిశేఖర రాయల్, పిపాసి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# మీ అందరి సాకారంతో పరపతిని పెంచుతా ...!

**చైర్మన్ ముత్తం ప్రభాకర్**

**30ఏళ్ల నాటి కల ఎమ్మెల్యేతో నెరవేరింది -కన్వీనర్ బెల్లంకొండ మురళి**

**కూటమితోనే భవిష్యత్ -క్లస్టర్ ఇన్చార్జ్ శివకుమార్**

**సింగిల్ విండో ప్రమాణ స్వీకార మహోత్సవంలో వక్తల ఉపోద్ఘాతాలు**






చిన్నగొట్టిగల్లు ఆగస్టు 4 మనం న్యూస్ :చిన్నగొట్టిగల్లు మండలం కూటమి నాయకులసాకారంతో సింగిల్ విండో పరపతిని పెంచుతానని చైర్మన్ ముత్తం ప్రభాకర్ పేర్కొన్నారు. సోమవారం చిన్నగొట్టిగల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘానికి పాలకవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ ముత్తం ప్రభాకర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే పులివర్తి నాని అందించిన తోడ్పాటుతోనే చైర్మన్ పదవి దక్కిందని అందుకు సహకరించిన కూటమి నాయకులకు ఆయన పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సంక్షేమం కోసం అహర్నిశలుగా కృషి చేస్తానన్నారు.మండల పార్టీ అధ్యక్షుడు బెల్లంకొండ మురళి మాట్లాడుతూ సింగల్ విండో చైర్మన్ పదవిని కూటమి నాయకులు సాధించడం 30 ఏళ్ల నాటి కల, ఎమ్మెల్యే పులివర్తి నానితో నెరవేరిందన్నారు . అందుకు కృతజ్ఞతలు తెలిపి అభినందించారు. క్లస్టర్ ఇన్చార్జ్ కొట్టె శివకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల కైనా, కూటమి నాయకుల భవిష్యత్తుకైనా భరోసిచ్చేది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాత్రమేనని అన్నారు. ఎమ్మెల్యే పులివర్తి నాని కూటమి నాయకులకు అందిస్తున్న తోడ్పాటును ఆయన కొనియాడారు. సింగల్ విండో ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాలను రైతాంగానికి అందించి అభివృద్ధికి తోడ్పడుదామని కోరారు. మనందరి భవిష్యత్తు కోసం ప్రభుత్వానికి అండగా నిలుద్దామని ఆయన పలువురికి పిలుపునిచ్చారు. చంద్రగిరి నియోజకవర్గం లీగల్ సెల్ అధికార ప్రతినిధి లాయర్ ముత్యాలు మాట్లాడుతూ బీసీలకు రాజకీయ భవిష్యత్ నిచ్చి ప్రోత్సహించేది కూటమి ప్రభుత్వం మాత్రమేనని అన్నారు. కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమాలను అమలు చేసి రైతు పక్షపాతి గా నిలుస్తున్నదన్నారు.ఎమ్మెల్యే పులివర్తి నాని సేవలు పై బీసీలు సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తూ సంపూర్ణ మద్దతుతో అండగా నిలుస్తామన్నారు. అనంతరం పాలకవర్గానికి అభినందనలతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# యానాదోళ్ళమండి.. మా బాధలు చెప్పలేనన్నివండి...!

**ఇల్లు లేదు, భూమి లేదు, తాగడానికి గుక్కెడ్నీళ్లు లేవు, కనీస మౌళిక వసతులకు నోచుకోని ఎస్టీ కాలనీలు**

**జీవన పోరాటాలతోనే బతుకుల్ని వెళ్ళదీస్తున్న వైనం**





చిన్నగొట్టిగల్లు ఆగస్టు 4 మనం న్యూస్: ఉదయం లేస్తే బతుకు జీవుడా అంటూ పొట్టకూటి కోసం పరిగులు తీయాల్సిందే. రెక్కాడితేగానితే గాని డొక్కాడని యానాదోళ్ల బతుకులకు అన్ని అతుకులే....వెతలు చూసిన ఎదురు చూపులకు యానాదోళ్ల జీవన పరిస్థితులు వెక్కిరింత పాలు జేస్తున్నాయి .చిన్నగొట్టిగల్లు మండలం,చిట్టేచర్ల పంచాయతీలో ఎస్టి కాలనీ వాసుల పరిస్థితి రోజురోజుకు అత్యంత దయనీయంగా మారింది.యానాదోళ్లకు ఉండడానికి ఇల్లు లేదు, కట్టుకోవడానికి ఇంటి పట్టా ఉండదు. తాగడానికి మంచి నీటి వసతి లేదు.ఉంటే ఆరోకోరో వసతులే,ఒకవేళ నీళ్ల కోసం వెంపర్లాడితే కాలవ గట్టు బావి దగ్గరికి పరుగులు తీయాల్సిందే. కరెంటు లేదు రాత్రి అయితే యానాదుల కాలనీలో ఉండడం కంటే, అడవులలో ఉండటమే శరణ్యం. ఏ వైపు నుంచి ఏ పాము వస్తుందోతెలియదు. ఒకవేళ ఆ పురుగులు వస్తే రాత్రుల్లో కలిసి సహజీవనం చేయాల్సిందే, లేకుంటే రాత్రంతా గస్తీలు కావాల్సిందే. ఇలా ఒకటి కాదు రెండు కాదు... చెప్పుకునే కొద్ది వాళ్ళ బాధలు వర్ణనాతీతమే.సోమవారం విన్స్ సంస్థ ప్రతినిధి రహంతుల్లా ఆధ్వర్యంలో శ్రీనివాస, బోరెడ్డి గారిపల్లి కొత్తపల్లి సమీపంలో ఉన్న ఎస్టీ కాలనీ వాసులు అందరూ కలిసి కట్టుగా చిన్నగొట్టిగల్లు మండలం తహసీల్దార్ భాగ్యలక్ష్మి, ఎంపీడీఓ గిడ్డయ్య లకు తమ సమస్యలు తీర్చమని వినతిపత్రం ను సమర్పించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అందించి న్యాయం చేస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో ఎస్టీ కాలని వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విన్స్ సంస్థ శకుంతల, చంద్రిక తదితరులు పాల్గొన్నారు

## నారాయణరెడ్డి కుటుంబంతో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



కురబలకోట, ఆగస్టు 4, మనం న్యూస్ : రాష్ట్ర మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సోమవారం కడప క్రాస్ లో వైయస్సార్సీపి కీలక నాయకులు క్రాస్ నారాయణరెడ్డి కుటుంబంతో మాట్లాడారు. ఆయన సోమవారం కన్నెమడుగు వెళుతూ మార్గమధ్యంలోని నారాయణరెడ్డి కుటుంబాన్ని ఆప్యాయతతో పలకరించారు. చిన్నపిల్లాడిని ఎత్తుకుని ముద్దాడారు. పార్టీకి నిస్వార్థ సేవలు అందిస్తున్న నారాయణరెడ్డి యోగ క్షేమాలను ఈ సందర్భంగా మంత్రి ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. సరస్వతి, స్వాతి, పరదేశి పల్లి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన విద్య, క్రమశిక్షణ విజయభారతిలోనే సాధ్యం

**విజయభారతి స్కూల్లో మ్యూజిక్ అకాడమీని ప్రారంభించిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా**



మదనపల్లె, ఆగస్టు 4, మనం న్యూస్: విలువలతో కూడిన విద్య, క్రమశిక్షణ ఒక్క విజయభారతి స్కూల్లోనే సాధ్యమని, చిన్నతనం నుండే విద్యార్థులకు విద్యతోపాటు ఆటలు, మ్యూజిక్ వంటి వాటిలోనూ శిక్షణ ఇవ్వడం గొప్ప విషయమని ఎమ్మెల్యే షాజహాన్ బాషా అన్నారు. సోమవారం సొసైటీ కాలనీ లోని విజయభారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు ఏర్పాటు చేసిన మ్యూజిక్ అకాడమీ వింగ్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యే కు పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్ సేతు, ప్రిన్సిపాల్ నిశ్చల సేతు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ విజయభారతి పాఠశాలలో క్రమశిక్షణ విలువలతో కూడిన విద్యను అందిస్తున్నారు. పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉన్నత స్థితిలో ఉండడమే ఇందుకు ఉదాహరణ అన్నారు. విద్యార్థులకు చిన్నతనం నుండే విద్యతో పాటు ఆటలు, పాటలు, క్రీడలు అవసరమన్నారు. సంగీతానికి ముఖ్యం వాయిద్యాలు అవరమని, అలాంటి మ్యూజిక్ అకాడమీని జిల్లా వ్యాప్తంగా మొదటిసారిగా విజయభారతి పాఠశాల డాక్టర్ ఎన్. సేతు ఏర్పాటు చేయడం గర్వంగా ఉందన్నారు. సంగీతం వల్ల ఒత్తిడిని అధిగమించి, రిలాక్స్ అవుతామన్నారు. విద్యార్థులకు చిన్ననాటి నుండే సంగీతం లో తర్ఫీదు ఇవ్వాలన్న ఉన్నత ఆశయం తో మ్యూజిక్ అకాడమీ ని ఏర్పాటు చేయడం స్ఫూర్తి దాయకమన్నారు. డాక్టర్ ఎన్.సేతు విద్యార్థి దశలో సంగీతం లో నిష్ణాతుడు కావడం కారణంగానే ఇంత మంచి అకాడమీ ని స్థాపించారన్నారు. అనంతరం పాఠశాలలో పని చేస్తున్న మనోహర్ కు సిఎం సహాయ నిధి నుంచి రూ. 5 లక్షల చెక్కును ఎమ్మెల్యే అందించారు. ఈ కార్యక్రమం లో బిజెపీ సీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి, బండి ఆనంద్, డాక్టర్ అజ్మతుల్లాఖాన్, టిడిపి నాయకులు జేసీబి మధు, వేణు, నవీన్ చౌదరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వాహనంతో సహా 11 లక్షల విలువగల ఎర్రచందనం స్వాధీనం

**ఎర్ర ముద్దాయి అరెస్ట్**

**ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడితే ఉపేక్షించే ప్రసక్తే లేదు - ఫారెస్ట్ రేంజర్ వెంకటరమణ**



చిన్నగొట్టిగల్లు ఆగస్టు 4మనం న్యూస్ : తిరుపతి జిల్లా అటవీ క్షేత్ర అధికారి వివేక్ అందించిన ముందస్తు సమాచారం మేరకు అప్రమత్తమైన ఆకరాపేట చామల రేంజ్ అటవీ శాఖ అధికారి వెంకటరమణ తన సిబ్బందితో దాడులు నిర్వహించగా వాహనంతో సహా 11 లక్షల విలువగల ఎర్రచందనంతో పాటు ఒక ఎర్రచందనం ముద్దాయిని అదుపులోకి తీసుకున్నారు. అటవీ శాఖ అధికారి వెంకటరమణ తెలిపిన వివరాలు మేరకు ఇలా ఉన్నాయి. ఆగస్టు 3వ తేదీ ఆదివారం రాత్రి ఎర్ర వారి పాలెం మండలం, కోటకాడ పల్లి పంచాయతీ అయ్యగారి పల్లి అటవీ ప్రాంత సమీప ప్రాంతంలో తొమ్మిది ఎర్రచందనం దుంగలుతో అక్రమ రవాణాకు పాల్పడుతూ వాహనం అతి వేగంగా ప్రయాణిస్తుండంతో వలసపల్లి సమీప ప్రాంతంలో వాహనాన్ని ఆపినా ఆగకపోవడంతో, చేజింగ్ చేసి బోడెవాండ్లపల్లి ఆరేటమ్మ గుడి ప్రాంతంలో వాహనంతో సహా నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. కలకడకు చెందిన ప్రకాష్ శక్తివేల్ గా గుర్తించి కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. వాహనంతో సహా పట్టుబడిన 9 ఎర్రచందనం దుంగలు విలువ 11లక్షలు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా రేంజర్ వెంకటరమణ మాట్లాడుతూ ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించే ప్రసక్తే లేదన్నారు. అక్రమ రవాణా చట్టరీత్యా నేరమన్నారు. ఈ దాడులలో ఎఫ్ ఎస్ ఓ మునస్వామి నాయక్, ఎఫ్ బి ఓ లు రాజేష్ నాయక్, ప్రదీప్ చంద్, లక్ష్మి ప్రసాద్, డ్రైవర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు

# దళిత రైతు చిన్న రెడ్డప్ప భూ సమస్యను పరిష్కరించాలి : యమల సుదర్శనం



చౌడేపల్లి ఆగస్టు 4 మనం న్యూస్: దళిత రైతు భూ సమస్యను రెవిన్యూ అధికారులు సత్వరమే పరిష్కరించాలని కోరుతూ మాల మహానాడు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు యమలా సుదర్శన్ ప్రసంగిస్తూ చౌడేపల్లి మండలం దిగువపల్లి పంచాయతీ అప్పినేపల్లికి చెందిన చిన్న రెడ్డప్పకు దిగువపల్లి రెవెన్యూ పైకి సర్వేనెంబర్ 322/5 నందు ఒక ఎకరా 36 సెంట్లు భూమి ని 1980లో బి కే టి పట్టాను ప్రభుత్వం మంజూరు చేసింది అన్నారు ఆనాటి నుంచి భూమిని రైతు సాగు చేసుకుంటున్నాడని ఖాతా నెంబర్ 517తో పాసుపుస్తకం సైతం ఉందన్నారు గత 25 సంవత్సరాల క్రితం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 70 మామిడి చెట్లు సైతం పెట్టుకుని పలసాయాన్ని విక్రయించుకుంటూ రైతు జీవిస్తున్నాడన్నారు అయితే కొంతకాలంగా మామిడిలోనూ నష్టాలు చూసిన దళిత రైతు చిన్న రెడ్డప్ప పొట్ట కూటికోసం కర్ణాటక రాష్ట్రానికి కూలీకని వెళ్లారన్నారు అయితే కొందరు భూస్వాములు రైతు పొలం పై కన్నేసి ఆక్రమణ చేసుకున్నారని తెలుసుకున్న రైతు పొలంలోకి వెళ్లేందుకు ప్రవేశించగా అడ్డుకుంటున్నారని అన్నారు రైతు చిన్న రెడ్డప్ప వ్యవసాయ పొలాన్ని దురాక్రమణ చేసుకొని కులం పేరుతో దూషించిన కంచెం గంగప్ప కంచం గంగమల్లుల%జుఖిఱ% చట్టపరమైన చర్యలు తీసుకొని భూ కబ్జా నుంచి రక్షించాలని నిరసన వ్యక్తం చేశారు ఈ మేరకు మాల మహానాడు ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందించారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు యమల చంద్రయ్య గుండా మనోహర్ హరి సేకర చౌడేపల్లి మాల మహానాడు అధ్యక్షుడు కొత్తపల్లి మనీ నియోజకవర్గ ఇన్చార్జ్ కృపామని ఉపాధ్యక్షులు రెడ్డి జనరల్ సెక్రెటరీ సురేష్ మనీ గుట్ట రెడ్డి రమణ తదితరులు పాల్గొన్నారు

# పిజిఆర్ఎస్ అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాలి.

**ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 302 అర్జీలు**

**జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్**



తిరుపతి కలెక్టరేట్, ఆగస్టు 04 (మనం న్యూస్) ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని, అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్య వహించరాదని తెలిపారు. పెండింగ్, బియాండ్ ఎస్ఎల్ఎ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జలకు పరిష్కారం చూపాలన్నారు. జాయింట్ కలెక్టర్ తో పాటు డిఆర్ఓ నరసింహులు, తదితర అధికారులు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. శాఖల వారీగా అర్జీల వివరాలు : రెవెన్యూ -163, పంచాయతీ రాజ్ -17, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ -11, పౌర సరఫరాల శాఖ -12, స్కూల్ ఎడ్యుకేషన్ -8, గురుకుల పాఠశాల -17, ఎండోమెంట్ -2, అటవీశాఖ -1, సమగ్ర శిక్ష -3, రూరల్ పావర్టీ -15, పబ్లిక్ హెల్త్ -8, ఇరిగేషన్ -1, కో-ఆపరేటివ్ సొసైటీ -1, తుడా -1, విద్యుత్ శాఖ -6, పోలీస్ -18, రూరల్ వాటర్ సప్లై -1, జివిఎస్డబ్ల్యూఎస్ -4, జాతీయ రహదారులు -1, హయ్యర్ ఎడ్యుకేషన్ -2, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ -1 ఎంప్లాయిమెంట్ -1, వ్యవసాయ శాఖ -2, రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ -2, రోడ్స్ అండ్ బిల్డింగ్ -2, వికలాంగులు శాఖ -1, టీటీడీ -1 వెరసి మొత్తం 302 వినతులు రావడం జరిగిందని సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

# కాంట్రాక్ట్ విద్యుత్ కార్మికుల తొలగింపు

**ఖండించిన ఏఈసీఈఏ జి3045**

**ఉద్యోగులపై ప్రజాప్రతినిధుల ఒత్తిళ్లు అన్యాయం**



తిరుపతి కలెక్టరేట్, ఆగస్టు 04 (మనం న్యూస్) ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థల్లో మూడు దశాబ్దాలుగా సేవలందిస్తున్న కాంట్రాక్ట్ విద్యుత్ కార్మికులను ప్రజాప్రతినిధుల సూచనలు, ఒత్తిళ్ల పేరుతో తొలగిస్తున్న తతంగాన్ని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏఈసిఈఏ జి3045) తీవ్రంగా ఖండించింది. ప్రభుత్వాలు మారినా, విద్యుత్ సంస్థల్లో నియామకాలు రాజకీయ నాయకుల ఆధీనంలోనే కొనసాగుతున్నాయని, ప్రతి ప్రభుత్వం మారినప్పుడల్లా ఉద్యోగుల భద్రత అణచివేయబడుతోందని సంఘం ఆరోపించింది. తుపాన్లు, కరోనా వంటి అత్యవసర కాలాల్లో ప్రాణాలను పణంగా పెట్టి సేవలందించిన కార్మికులను ఇప్పుడు అన్యాయంగా తొలగించడం దారుణమని సంఘం అధ్యక్షులు పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో రాయలచెరువు డివిజన్‌కు చెందిన ప్రతాప్ అనే కార్మికుడిని ఎలాంటి పూర్తిస్థాయి విచారణ లేకుండానే ఉద్యోగం నుంచి తొలగించడం తప్పుడు చర్యగా సంఘం ఖండించింది. నేర కేసులపై తుది తీర్పు వచ్చే వరకు ఉద్యోగులపై చర్యలు తీసుకోరాదని సుప్రీంకోర్టు సహా పలు న్యాయస్థానాలు స్పష్టం చేసినప్పటికీ, విద్యుత్ సంస్థలు నియమాలను పాటించకుండా అనుచితంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. కార్మికుల ఫిర్యాదులపై విద్యుత్ సంస్థలు స్పందనలేకుండా గ్రీవెన్స్‌ను విచారణ లేకుండానే మూసివేస్తూ న్యాయం జరగకుండా చేస్తున్న తీరును సంఘం తీవ్రంగా విమర్శించింది. ఈ నేపథ్యంలో ఉద్యోగాల తొలగింపులను తక్షణమే రద్దు చేయాలని, పూర్తి స్థాయిలో విచారణ జరిగే వరకు ఉద్యోగులను విధుల్లో కొనసాగించాలని సంఘం డిమాండ్ చేసింది. సోమవారం తిరుపతి కలెక్టరేట్‌లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) సమావేశంలో జాయింట్ కలెక్టర్‌ను కలిసి సంఘం ప్రతినిధులు వినతి పత్రం సమర్పించారు. ఉద్యోగుల తొలగింపులపై సంపూర్ణ విచారణ జరిపి న్యాయం చేయాలంటూ వినతిలో పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ స్పందించి సంబంధిత అధికారులకు గ్రీవెన్స్‌ను మళ్లీ రీఓపెన్ చేసి, నిబంధనల ప్రకారం విచారణ చేపట్టాలని ఆదేశించినట్టు సంఘం తెలిపింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. సుధాకర్, తిరుపతి జిల్లా జాయింట్ సెక్రటరీ వెంకటసుబ్బయ్య, ట్రెజరర్ ఏ.రాజు, పుత్తూరు డివిజన్ నేతలు మునిరామా, కె.ప్రతాప్ పాల్గొన్నారు. సంఘం తరఫున 25 వేల మంది విద్యుత్ కార్మికుల పక్షాన జాయింట్ కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

**జర్నలిస్టుల సమస్యలన్నీ పరిష్కారం కోసం**

# తిరుపతి జిల్లా జిల్లా కలెక్టరేట్లో ఏపీడబ్ల్యూజేఎఫ్ నేతల వినతి

**రైళ్లలో, ఏసీ బస్సుల్లో రాయితీ కల్పించేలా ఉత్తర్వులు జారీ చేయాలి**



తిరుపతి ఆగస్టు 5 మనం న్యూస్:రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటినీ పరిష్కరించాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర , జిల్లా నాయకులు గోపి, శ్రీధర్, తులసీరామ్, జయ కుమార్ శ్రీనివాసులు, వాణి జిల్లా రెవెన్యూ అధికారి నర్సింహులకు వినతి పత్రం అందజేసి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కలెక్టరేట్లో మీకోసం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని వారు సమర్పించారు. రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ సౌకర్యం కల్పించాలని, నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందినవారే జర్నలిస్టు వృత్తిలో ఉన్నందున అందరికీ ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలని, హెల్త్‌కార్డులు, ఆరోగ్య బీమా అందించాలని, మీడియ కమిషన్ ఏర్పాటు చేయాలని కోరారు. జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, జర్నలిస్టులకు సంబంధించిన అన్ని కమిటీలను పునరుద్ధరించాలని ఈ కమిటీలలో ఏపీడబ్ల్యూజేఎఫ్, ఏపీబీజేఏలకు స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. మీడియా అకాడమీని, గవర్నింగ్ బాడీని ఏర్పాటు చేయాలన్నారు. జర్నలిస్టులకు ఉద్యోగభద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికబీమా జర్నలిస్టులకు వర్తింపజేయాలని కోరారు. రైళ్లలో రాయితీ కొనసాగించాలని, ఏసీ బస్సుల్లో రాయితీ కల్పించేలా ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. సమాచారశాఖకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి స్వగృహానికి విచ్చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్.



తిరుపతి, ఆగస్టు 04 (మనం న్యూస్) తిరుపతి జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదివారం తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి స్వగృహానికి విచ్చేశారు. మంత్రిని తుడా చైర్మన్ ఘనంగా ఆహ్వానించారు. మధ్యాహ్నం తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఏర్పాటుచేసిన ఆతిథ్యాన్ని మంత్రి సత్యకుమార్ ఇతర నాయకులతో కలసి స్వీకరించారు. ఈ సందర్భంగా బిజెపి, తెలుగుదేశం పార్టీ నాయకులతో భోజన సమయంలో మాటమంతి కలిపారు మంత్రి. కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలు చాలా సానుకూలంగా ఉన్నారని వారి నమ్మకాన్ని కొనసాగిస్తూ క్షేత్రస్థాయిలో నాయకులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని మంత్రి సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర నాయకులు కష్టపడుతున్నారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ సత్య కుమార్ యాదవ్ అన్న సాధారణ కార్యకర్త స్థాయి నుంచి రాష్ట్ర మంత్రి స్థాయి వరకు ఎదిగారని గుర్తు చేశారు. అన్న మంత్రి అయ్యాక కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులను మెరుగుపరచడం, పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడానికి చేస్తున్న కృషి హర్షనీయమని కొనియాడారు.

## సొంతగూటికి కుమార్ రాజు



చౌడేపల్లి ఆగస్టు 4 మనం న్యూస్:తెలుగుదేశం పార్టీ నుంచి వైసీపీలోకి ఈనెల 3న చేరిన కుమార్ రాజా మరల సొంతగూటికి చేరుకున్నారు మండలంలోని శెట్టిపేట పంచాయతీ తోటకూరపల్లికి చెందిన కుమార్ రాజు తొలి నుంచి తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్నారు పలువురి ప్రలోభాలికి గురై అనివార్య కారణాల వల్ల వైసీపీలోకి చేరడం జరిగిందని అయితే సొంత తల్లికి మోసం చేయడం తగదని తెలుసుకొని మరల తెలుగుదేశం పార్టీలో చేరినట్లు కుమార్ రాజు తెలిపారు తన తప్పు తెలిసి వచ్చిందని ఈ మేరకు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి సీనియర్ నాయకులు పురుషోత్తం రాజు లక్ష్మణ రాజు (పతి రాజు) మాదిరాజు ప్రదీప్ రాజు శ్రీధర్ రాజు (గిరిరాజు) శంకర్ రాజు తదితరుల ఆధ్వర్యంలో తెలుగుదేశం కండువా కప్పుకుని పార్టీలోకి చేరినట్లు ఆయన వివరించారు ఇకపై తన జీవితకాలం తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతానని కుమార్ రాజు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పవన్ కుమార్ అర్జున్ రాయల్ తదితరులు పాల్గొన్నారు

## మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డికి ఘన నివాళి.



చౌడేపల్లి ఆగస్టు 4 మనం న్యూస్:మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డికి వైకాపా ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మండల వైకాపా అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి ప్రసంగిస్తూ గోపాల్ రెడ్డి సర్పంచ్ గా చింతమాకులపల్లి గ్రామపంచాయతీ కి అనేక సేవలు చేశారని గుర్తు చేశారు ఆయన మరణం పంచాయతీ ప్రజలతో పాటు పార్టీకి తీరని లోటు అని అన్నారు అనంతరం గోపాల్ రెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సంతాపాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రుక్మిణమ్మ మండల ఉపాధ్యక్షుడు నరసింహులు యాదవ్ సాదిక్ భాషా వైకాపా మండల ఉపాధ్యక్షుడు జంగాలపల్లి రమణ శంకర తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ లోపాలను ప్రజల ముందుకు.. పెద్ది రెడ్డి



మనం న్యూస్ సదుం ఆగస్టు 4చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం సదుం మండలంలోని తిమ్మానాయన పల్లి, చింతపర్తి వారిపల్లి, రెడ్డి వారిపల్లి గ్రామాలలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం జడ్పీటీసీ సోమశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్ది రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో పర్యటించి ప్రభుత్వ లోపాలను ఎండగడుతూ ప్రజల సమస్యల పై నిలధీస్తుంటే వైసీపీ నాయకులపైనా, ప్రజా ప్రతి నిధులపైన అక్రమ కేసులు పెట్టి భయబ్రాంతులకు గురించేయాలనీ ప్రభుత్వం పెద్దలు భావించడం చాలా బాధాకరం అన్నారు ఎన్నికలకు మునుపు ఇచ్చిన హామీలు నెరవేర్చంతవరకు ప్రజల తరుపన న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నాయకులు రెడ్డెప్ప రెడ్డి, ప్రకాష్ రెడ్డి, వైస్ ఎంపీపీ ధనుంజయ రెడ్డి, కో అప్సన్ మెంబెర్ ఇమ్రాన్, సర్పంచ్ లు మురళీ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రేణుక, వెంకటరమణ,ఎంపీటీసీ లు మంగమ్మ వాసు,నాయకులు నారాయణ రెడ్డి, కృష్ణా రెడ్డి, శ్రీనివాసులు,పుట్టారాజు పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు

## వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు

**పి జి ఆర్ ఎస్ కార్యక్రమానికి అందిన వినతులు 320**

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**




(చిత్తూరు, ఆగస్ట్ 04 మనం న్యూస్): ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా అందిన వినుతుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించరాదని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.ఆర్.యస్ కార్యక్రమంలో పాల్గొని వివిధ సమస్యల పై ప్రజలు అందజేసిన అర్జీలను కలెక్టర్ సుమిత్ కుమార్ స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, ట్రైనీ కలెక్టర్ నరేంద్ర పాడెల్ లు ప్రజల నుంది అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ మోహన్ కుమార్, ఆర్డీవో శ్రీనివాసులు, డిప్యూటి కలెక్టర్లు విజయలక్ష్మి, ప్రసన్న కుమారి లు, వివిధ శాఖల జిల్లా అధికారు

# కార్పొరేట్ కు దీటుగా ప్రభుత్వ వైద్యం

**ఆస్పత్రి అభివృద్ధి చేయడానికి దాతలు ముందుకు రావాలి**

**రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్**





(గంగాధర నెల్లూరు,పాలసముద్రం, ఆగస్టు 4 మనం.న్యూస్): రాష్ట్రంలో కార్పొరేట్ ఆసుపత్రులు దీటుగా ప్రభుత్వ వైద్య సేవలు పేదలకు అందించాలని, ఇటు రాష్ట్ర ప్రభుత్వం, అటు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతూ ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ తెలిపారు. సోమవారం గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో స్థానిక ఎమ్మెల్యేతోకలిసిమంత్రివర్యులు పాల్గొన్నారు, పాలసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అప్గ్రేడ్ చేసి ఆసుపత్రిని ప్రారంభించారు అనంతరంభారతదేశంలోని ప్రముఖ ఎఫ్ఎంసిజి కంపెనీలలో ఒకటైన హిందూస్తాన్ కోకా-కోలా బేవరేజెస్ (హెచ్సిసిబి), ఆంధ్రప్రదేశ్లోని చిత్తూరులో తమ సమగ్ర సీఎస్ఆర్ కార్యక్రమం ప్రాజెక్ట్ షైన్ కింద

హెచ్సిసిబి కార్యక్రమాలలో భాగంగా వర్చువల్ విధానంలో మంత్రివర్యులు చేతుల మీదుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో చౌడేపల్లె, శాంతిపురం, తవణంపల్లె, పాలసముద్రం, బుగ్గ అగ్రహారం మరియు బైరెడ్డిపల్లె గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలను విజయవంతంగా నిర్వహించడం జరుగుతుంది.

పాలసముద్రం ప్రాథమిక ఆరోగ్య ఆసుపత్రి ఆవరణలో జరిగిన సమావేశంనందు జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోమంత్రివర్యులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే థామస్, కోకో కోలా కంపెనీ ప్రతినిధిహిమాన్షు ప్రియదర్శన్, శివారెడ్డి, ఆర్డిఓ అనుపమ, డాక్టర్ సుధారాణి, తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ రాష్ట్రంలో 15 ఆర్థిక సంఘం నిధులతో 3500 విలేజ్ లెవెల్ హెల్త్ క్లినిక్లు పూర్తి చేయడానికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు సుమారు1095 కోట్ల రూపాయలు నిధులు పనులు చేపట్టడానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వడం జరిగిందని తెలిపారు త్వరలో టెండర్ పక్రియ పూర్తి చేసి నిర్మాణం పనులు వేగవంత చేయడం జరుగుతుందని తెలిపారు

ఆంధ్రప్రదేశ్లో సమాజ అభివృద్ధికి పూర్తి నిబద్ధతను చూపుతున్న హిందూస్తాన్ కోకా-కోలా బేవరేజెస్ను నేను అభినందిస్తున్నాను. ఆరోగ్య సంరక్షణ సదుపాయాల లభ్యత , పారిశుధ్యం , నైపుణ్య అభివృద్ధి వంటి కీలకమైన రంగాలపై వారి దృష్టి నేరుగా స్వావలంబన ఆంధ్రప్రదేశ్ అనే మా ఉమ్మడి లక్ష్యానికి దోహదపడుతుంది. వారి కార్యక్రమాలు గ్రామీణ ఆరోగ్యం, మహిళా సాధికారత , పర్యావరణ అనుకూల వ్యర్థాల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంకు అనుగుణంగా ఉన్నాయి . మా ప్రజారోగ్య కేంద్రాలను (పిహెచ్ సి ) ఆధునీకరించటం , స్వచ్ఛమైన తాగునీటిని పొందడం , స్వయం సహాయక బృందాలకు చురుకుగా మద్దతు ఇవ్వడం ద్వారా, హెచ్సిసిబి మన ప్రజల శ్రేయస్సును మెరుగుపరుస్తుంది. ఇటువంటిబలమైనభాగస్వామ్యాలు మన ప్రియమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రభావవంతమైన , దీర్ఘకాలిక ప్రయోజనాలను అందించడం జరుగుతుందని తెలిపారు, నా నియోజకవర్గంలో ధర్మవరంలో సుమారు 20 పాఠశాలలో వీరి సహకారంతో ఆర్ఓ ప్లాంట్ లు నిర్మించడం జరిగిందని తెలిపారుప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సుమారు 100 మందులు ఉన్నాయని తెలిపారు, త్వరలో కత్తిరిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని భవన నిర్మాణం పనులు భూ పూజకు శ్రీకరం చుట్టడం జరుగుతుందని తెలిపారు,108,104, గత ప్రభుత్వం నిర్వీరామం చేసిందని ప్రస్తుత కూటమి ప్రభుత్వం,108,104 వాహనాలను పటిష్టం చేసి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించుచున్నామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలోని 108 వాహనాలు సిఎంసి ఆసుపత్రి నందు ప్రవేశించుటకు క్యాబినెట్ దృష్టికి తీసుకుని పోయి, అలాగే ఎన్టీఆర్ వైద్య సేవలు కూడా వేలూరు లోని సీఎం ఆసుపత్రి నందు అనుమతి కొరకు క్యాబినెట్ దృష్టికి తీసుకుని పోయి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు, రాబోయే రోజులలో నియోజకవర్గంలో అనేక పరిశ్రమలు రావడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అలాగే మానవ వనరుల శాఖామంత్రి శ్రీ లోకేష్ గారు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం మోహన్ కృష్ణ, శివారెడ్డి, యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా యూరియా కొరత!

**కూటమి సర్కార్ లో రైతులను రోడ్డున పడేశారు**

**చంద్రబాబు ఎన్నికల్లో చెప్పేదిఒకటి. చేసేది మరొకటి**

**రైతులకు గిట్టుబాటు ధరల భరోసా ఇవ్వని చంద్రబాబు ప్రభుత్వం**

**వైసిపి జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకరరెడ్డి**



తిరుపతి కలెక్టరేట్, ఆగస్టు 04 (మనం న్యూస్) ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో చెప్పింది ఒకటి, అధికారంలోకి వచ్చాక చేసేది మరోటి అని ముఖ్యమంత్రిపై ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు భూమన కరుణాకరరెడ్డి మండిపడ్డారు. జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై సోమవారం తిరుపతి కలెక్టరేట్ ఆవరణంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతిపత్రం సమర్పించారు.

భూమన మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా యూరియా ఎరువుల కొరత తీవ్రంగా ఉందని, రైతులు అధిక ధరలకు ఎరువులు కొనాల్సిన పరిస్థితి ఎదురవుతోందన్నారు. గిట్టుబాటు ధరలు లేక పంటలు వేసిన రైతులు నష్టపోతున్నారని, టమోటా, మామిడి, మిర్చి, పొగాకు పంటలకు సరైన ధరలు లేకపోవడంతో ఆత్మహత్యలు కూడా పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో రైతుకు పెట్టుబడి సాయం పేరుతో రూ.20వేలు అందిస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన 14 నెలల తర్వాత కేవలం రూ.5వేలు మాత్రమే ఇచ్చిందని విమర్శించారు. కేంద్రం రూ.8వేలు ఇచ్చినా, రాష్ట్రం రూ.14వేలు ఇవ్వలేదని అన్నారు. ఈ కారణంగా రైతుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని తెలిపారు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో విత్తనాలు, ఎరువులు, ఉచిత బీమా, వడ్డీలేని రుణాలు, ఇన్పుట్ సబ్సిడీ వంటి పథకాలతో రైతులను ఆదుకున్న విషయాన్ని భూమన గుర్తు చేశారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా సమగ్ర సేవలు అందించామని వివరించారు. ఈ ప్రభుత్వ హయాంలో మాత్రం కేవలం రూ.40 కోట్లు మాత్రమే ఎరువుల కొరకు కేటాయించడం వల్లే కొరత నెలకొందని చెప్పారు. రైతుల సమస్యల పరిష్కారానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ వైఖరిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వైఎస్సార్సీపీ పోరాటాన్ని ఉధృతం చేస్తుందని తెలిపారు. ఆయనతోపాటు మాజీ డిప్యూటీ సీఎం కళత్తూరు నారాయణస్వామి, మాజీ శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్రెడ్డి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, తిరుపతి కార్పొరేషన్ చైర్పర్సన్ డాక్టర్ శిరీషా, వైఎస్సార్సీపీ సత్యవేడు సమన్వయకర్త నూకతోటి రాజేష్, శ్రీకాళహస్తి దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు, వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి బీరేంద్ర వర్మ. తిరుపతి నగర పార్టీ అధ్యక్షుడు మల్లం రవిచంద్ర రెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ఉదయ్ వంశీ, మాదవీరెడ్డి, చంద్రమౌళీశ్వరరెడ్డి, మల్లం రవిచంద్రతో కలసి గ్రీవెన్స్లో డీఆర్వో నరసింహులకు ఓ వినతిపత్రాన్ని అందించారు.


# సింగల్ విండో అధ్యక్షుడు గా బాధ్యతలు చేపట్టిన ఎస్ గోపాల్





శాంతిపురం మండలం ఆగస్టు 4 మనం న్యూస్ :సోమవారం శాంతిపురం కో-ఆపరేటివ్ బ్యాంక్ ఆవరణంలో సింగల్ విండో అధ్యక్షులుగా ఎస్ గోపాల్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి ఎస్ మునిరత్నం పాల్గొన్నారు. సభ్యులు గా ఎస్ దాము,వి హరి కుమార్ ప్రమాణ స్వీకారం చేశారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి శాంతిపురం బస్టాండు ఎన్ టి ఆర్ విగ్రహం వరకు భారీగా తరలి వచ్చిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు బాణ సంచా కాలుస్తూ ర్యాలీ నిర్వహించారు. మేళతాళాలతో సింగల్ విండో కార్యాలయము చేరుకొని అధికారులు సీఈవో. మేనేజర్. తెలుగుదేశం పార్టీ నాయకులు వారి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారాన్ని చేపట్టారు. ప్రమాణ స్వీకారం అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు నూతనంగా ఎన్నుకున్న సింగల్ విండో అధ్యక్షునికి పూలమాల వేసి సార్వలతో సత్కరించారు. సింగల్ విండో అధ్యక్షులు ఎస్ గోపాల్ మాట్లాడుతూ నన్ను నమ్మి నాకు ఈ పదవి ఇచ్చినా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు నాతోటి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా రుణపడి ఉంటాను అని తెలిపారు.అనంతరం ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలన్నీ ప్రజలకు అందించే విధంగా చూస్తామని అన్నారు.ఈ కార్యక్రమం లో నాయకులు డాక్టర్ సురేష్ బాబు, విశ్వనాథ నాయుడు, సత్యేంద్ర శేఖర్, జనసేన కుప్పం ఇంచార్జ్ డాక్టర్ నరేష్, రాజ్ కుమార్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ నాగరాజు, మాజీ వైస్ ఎంపీపీ ఉదయ్ కుమార్, జనార్ధన్ రెడ్డి,ఆర్ ఎస్ మని,చంద్ర, బాబు నాయుడు,ఈడిగ రమేష్, క్లస్టర్ ఇన్చార్జిలు నాగరాజు,రాజేంద్ర, మండల మహిళా అధ్యక్షురాలు శ్యామలమ్మ ,కుప్పం నియోజకవర్గం డెవలప్మెంట్ అథారిటీ మెంబర్ సుగుణమ్మ,రామచంద్ర, మాజీ జెడ్పిటిసి సాంబశివం, అనసూయ,గుడిపల్లి మాజీ ఎంపీపీ చంద్రశేఖర్ మరియు కూటమి నేతలు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సహకార సంఘ అభివృద్ధి రైతుల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేయాలి





**ఎమ్మెల్యే నల్లారి కిషోర్.**

కలికిరి ఆగస్టు 4 మనం న్యూస్ :సహకార సంఘం అభివృద్ధి, రైతుల సంక్షేమం, ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి నూతనంగా ఎన్నికైన చైర్మన్, డైరెక్టర్లు కృషి చేయాలని, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. కలికిరి సింగిల్ విండో చైర్మన్ గా నల్లారి చంద్ర కుమార్ రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవానికి సోమవారం ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఆయనకు పార్టీ శ్రేణులు గజమాలలు వేసి పుష్పగుచ్చాలందించి, శాలువాలతో ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే సమక్షంలో చైర్మన్, డైరెక్టర్ లు ప్రమాణ స్వీకారం చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా వ్యవసాయ రంగంలో అన్ని విధాల రైతులకు వ్యవసాయ ఉత్పాదకతను పెంచడానికి కావాల్సిన సబ్సిడీ యంత్రాలు, పరికరాలు, రుణాలు లాంటి ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న పలు పథకాలతో పాటు సహాయ సహకారాలు అందించాలని ఆయన సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసిందని, రైతు లేనిదే రాజ్యం లేదని రైతే రాజు అన్న నానుడిని ఆయన గుర్తు చేశారు.గత వైసిపి ప్రభుత్వంలో అధికార అహంకారంతో ఇష్టానుసారంగా చేయని తప్పుకు టిడిపి నాయకులు,కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు చేసి రాక్షసానందం పొందారని అన్నారు

తనపై తమ కార్యకర్తలపై తప్పు చేయకపోయినా అనవసరంగా 125 మందిపై తప్పుడు కేసులు పెట్టి కార్య కర్తల్ని భయ భ్రాంతులకు గురి చేశారని అన్నారు. న్యాయస్థానంలో తనకు పార్టీ కార్యకర్తలకు న్యాయం జరిగిందని అన్నారు. నాసిరకం మద్యంతో రాష్ట్రంలో 30 వేల మంది ప్రాణాలు బలి తీసుకున్న జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర చరిత్రలో నరహంతకుడిగా మిగిలిపోతారని దుయ్య బట్టారు.నేడు మద్యం కేసులో ఒక్కొక్కరు తప్పు చేసిన వాళ్లు జైలుకు పోతుంటే స్వాతంత్ర సమరయోధుల్లా నీతులు మాట్లాడుతున్నారని, చీప్ లిక్కర్ స్కాం కు సంబంధించిన ఆధారాలు అన్ని అధికారుల దగ్గర ఉన్నాయని చట్టం తన పని తాను చేసుకుని పోతుందని ఆయన అన్నారు.

ఎన్నికైన సహకార సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ రైతులకు అన్నివేళలా అందుబాటులో ఉండి వారి అభివృద్ధికి కృషి చేస్తామని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఈ అవకాశం కల్పించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## ముస్టూర్, తవళం గ్రామాల్లో "బాబు షూరిటీ..మోసం గ్యారెంటీ"

**వైసీపీ ఇన్ చార్జ్ నిస్సార్ అహ్మద్,**

నిమ్మనపల్లె, ఆగష్టు 4,మనం న్యూస్: నిమ్మనపల్లి మండల కన్వీనర్ శ్రీనివాసులు రెడ్డి ముస్టూర్ సర్పంచ్ లిచెంద్రాయుదులిఆధ్వర్యంలో యువత భానాసనంచాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో నిమ్మనపల్లి కన్వీనర్ కొమ్మేపల్లి శ్రీనివాసులు రెడ్డిగారు మాట్లాడుతూ ప్రజల ఏవిధంగా మోసపోయారో, గుర్తు చేశారు, ఈ కార్యక్రమంలో ముస్టూర్ సర్పంచ్ చెంద్రయుడు,నిమ్మనపల్లి యూత్ వింగ్ యోగనంద రెడ్డి, మల్లికార్జున, రెడ్డి శివ క్రిష్ణ ఖాదర్ భాష, రవితేజ, సుధాకర్,రమణారెడ్డి, ఎస్ సర్పంచ్ లక్ష్మన్న, ముస్టర్ బాబు,శ్రీకాంత్ అధిక సంఖ్యలో యువత వైసిపి శ్రేణులు పాల్గొన్నారు

## అంగన్వాడి కేంద్రాలకు మరమ్మతులు చేయండి

**గాలి మురళి నాయుడు**



తొట్టంబేడు, ఆగస్టు 4, మనం న్యూస్: అంగన్వాడి కేంద్రాలను పరిశీలించి మరమ్మత్తులు చేపట్టాలని టిడిపి సీనియర్ నాయకులు మాజీ మండల అధ్యక్షుడు గాలి మురళి నాయుడు సిడిపిఓకి తెలియజేశారు.అంగన్వాడి కేంద్రాల పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలని అన్నారు.పెచ్చులు ఊడి పడుతున్న కేంద్రాలను పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టాలన్నారు.చిన్నారులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు.మురళి నాయుడు తో పాటు రామచంద్రపురం గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## రైతులకు ఆధునిక వ్యవసాయ పరికరాలు అందజేయండి

**తలపా దామోదరం రెడ్డి**



శ్రీకాళహస్తి, ఆగస్టు 4, మనం న్యూస్: నియోజకవర్గంలో ఉన్నటువంటి రైతులకు ఆధునిక వ్యవసాయ పరికరాలను అందజేయాలని వ్యవసాయ శాఖ అధికారి రమేష్ రెడ్డిని శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలప దామోదర్ రెడ్డి వినతి పత్రం అందజేశారు,ఆధునిక వ్యవసాయ పరికరాలను సబ్సిడీపై స్ప్రేయర్లను,టార్పాలిన్ను పట్టలు, డ్రోన్లు, రోటవేటర్లు,విత్తనాలను రైతులకు అందజేసి వారిపై ఆర్థిక భారం తగ్గించాలని కోరారు,ఆధునిక యాంత్రికరణ పై అవగాహన చర్యలు చేపట్టాలని కోరారు.ఈ సందర్భంగా తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ దేశానికి వెన్నెముక అయినటువంటి రైతన్న నేడు వ్యవసాయం చేయాలంటే ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న వేళ ప్రభుత్వం వారిని ఆదుకోవాలని అదే విధంగా రైతులకు యాంత్రికరణ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేసి వారిని చైతన్యపరిచి నష్ట నివారణ చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి,ఆంటోనీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ



శ్రీకాళహస్తి రూరల్, ఆగస్టు 4, మనం న్యూస్: శ్రీకాళహస్తి పట్టణం పిల్లారి ఫౌండేషన్ వ్యవస్థాపకులు పిల్లారి దుర్గాప్రసాద్ కుమార్తె పిల్లారి అమరావతి శ్రీకాళహస్తి మండలం రామాపురం పంచాయతీ అబ్బా బట్ల పల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సోమవారం విద్యా సామాగ్రి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు నోటు పుస్తకాలు పలకలు, బలపాలు, పెన్సిళ్లు, పెన్నులు 80 మంది విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,ఎస్ఎంసి మెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.


## మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ గా లక్ష్మీదేవి బాధ్యతలు స్వీకరణ





రాయచోటి ఆగస్టు 4, మనం న్యూస్.పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) అన్నమయ్య జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ గా పి. లక్ష్మీదేవి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఆమె వైఎస్ఆర్ జిల్లా మెప్మా కార్యాలయంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ, జిల్లాలు బైపెరిగేషన్ భాగంగా అన్నమయ్య జిల్లాకు ఎంపికయ్యారు.పి. లక్ష్మీదేవి ప్రభుత్వ పరిపాలనలో గల విశేష అనుభవం కలిగిన అధికారి. గతంలో ఆమె అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలంలో ఎంపీడీవోగా, అలాగే రామపురం మండలంలో కూడా పాలనలో సేవలు అందించారు. అంతేకాకుండా, వైఎస్ఆర్) జిల్లాలో చింతకొమ్మదిన్నె , మైదుకూరు మండలంలో ఎంపీడీవోగా ప్రజలకు నిఖార్సైన సేవలందించారు.ఆమె గత అనుభవం ప్రజలతో నేరుగా పనిచేసిన విధానం, అభివృద్ధి కార్యక్రమాలపై సుదీర్ఘ అవగాహన వలన, మెప్మా విధానాలను వేగవంతంగా అమలు చేయడానికి ఎంతో దోహదం చేయనుంది. పట్టణ పేదలకు జీవనోపాధి అవకాశాలు, స్వయం సహాయక సంఘాల మార్గదర్శనం, నైపుణ్య శిక్షణ మరియు మహిళ సాధికారతపై ఆమె ప్రాధాన్యత చూపనున్నారు.

## ఆనంద్ గుప్తాను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



శ్రీకాళహస్తి, ఆగస్టు 4, మనం న్యూస్:శ్రీకాళహస్తి గుప్తా మెడికల్స్ అధినేత ఆనంద్ గుప్తా అనారోగ్యంతో తిరుపతి అమర్ రాజా హాస్పిటల్ చికిత్స పొందుతున్నారు, ఆయనను శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు కలిసి పురామర్శించారు, డాక్టర్లను ఆనంద్ గుప్తా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు,అనంతరం కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు సాధనమున్న రాయల్,బుల్లెట్ జయశ్యామ్,మాజీ కౌన్సిలర్ ఉత్తరాది శరవణ తదితరులు పాల్గొన్నారు.